ప్రజాశక్తి

బుధవారం 1 అక్టోబర్ 2025 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ముగిసిన ఖరీఫ్

- పల్నాడులో 90 వేల ఎకరాలు ఖాళీ
- డెల్టాను వెంటాడుతున్న ముంపు
- మిర్చి సాగుపై రైతు ఆచితూచి అడుగు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లాప్రతినిధి

ఖరీఫ్ సాగు మంగళవారంతో ముగిసింది. జూన్ నుంచి సెప్టెంబరు 30 వరకు ఖరీఫ్ సీజన్‌గా, అక్టోబరు నుంచి రబీ సీజన్‌గా నమోదు చేస్తారు. ఈ ఏడాది గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో వర్షాలు ఆశాజనకంగా ఉన్నా పల్నాడు జిల్లాలో ఇప్పటికీ 90 వేల ఎకరాలు సాగులోకి రాలేదు. 4.50 లక్షల ఎకరాల్లో పంటలేయాల్సి ఉన్నా 3.60 లక్షల ఎకరాల్లోనే వేశారు. వర్షాలు సమృద్ధిగా కురిసి కాల్వలకు పుష్కలంగా నీరు రావడం వల్ల నిర్ధేశిత విస్తీర్ణంలో లక్ష ఎకరాల్లోనే వరి సాగు పూర్తయింది. 53 వేల ఎకరాల్లో కంది సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 58 వేల ఎకరాల్లో వేశారు. 2.50 లక్షల ఎకరాల్లో పత్తి సాగు చేయాల్సి ఉండగా 2 లక్షల ఎకరాల్లో వేశారని అధికార వర్గాలు తెలిపాయి. ఇంకా దాదాపు 50 వేల ఎకరాల్లో పత్తిపంట వేయాల్సి ఉంది. అయితే పత్తి సాగుకు సమయం దాదాపుగా పూర్తయిందని, ఈ భూముల్లో ఇతర పంటలు వేయాల్సి వుందని అధికారులు చెబుతున్నారు. జొన్న, మొక్కజొన్న, మినుము, పెసర, ఇతర పంటలు కలిపి ఏడు వేల ఎకరాల్లో సాగయ్యాయి.

మిర్చి సాగు జిల్లాలో లక్షా 20 వేల ఎకరాల్లో సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు కేవలం 30 వేల ఎకరాల్లోనే సాగు చేశారు. దీంతో మిర్చి సాగు చేయాల్సిన భూమి మరో 90 వేల ఎకరాలు ఇంకా ఖాళీగా ఉంది. మిర్చి సాగుకు అక్టోబరు చివరి వరకు అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. గతేడాది ఎదురైన ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని మిర్చి సాగుపై రైతులు ఆచితూచి వ్యవహరిస్తున్నారు. ముందుగానే పైర్లు వేస్తే పెట్టుబడులు పెరుగుతున్నాయని, ఆలస్యంగా వేయడం ద్వారా తెగుళ్ల నుంచి బయటపడొచ్చని భావిస్తున్నారు.

డెల్టాకు ముంపు బెడద

గుంటూరు జిల్లాలో 2.35 లక్షల ఎకరాల్లో వివిధ రకాల పంటలను సాగు చేస్తారని అంచనా వేయగా ఇప్పటి వరకు 2.10 లక్షల ఎకరాల్లో వరి, పత్తి, ఇతర పంటల సాగు జరిగింది. ప్రధానంగా జిల్లాలో 1.45 లక్షల ఎకరాల్లో వరి సాగు చేయాల్సి ఉండగా ఇప్పటి వరకు 1.42 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. జులై, ఆగస్టులో అధిక వర్షాల వల్ల వెదపద్ధతిలో సాగు చేసిన 70 వేల ఎకరాల్లో వరి పైర్లు దెబ్బతిన్నాయి. ప్రధానంగా చేబ్రోలు, దుగ్గిరాల, కొల్లిపర, పెదకాకాని మండలాల్లో గతనెలలో వరి పైరు ఎక్కువగా దెబ్బతింది. ఇందులో కొంత భాగంలో పైర్లు నిలదొక్కుకున్నాయని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో గత మూడ్రోజులుగా ▶ 2లో

పిహెచ్‌సి వైద్యుల సమ్మె

- ప్రభుత్వం స్పందించే వరకూ ఆందోళన చేస్తామని ప్రకటన
- ప్రమోషన్లు లేకపోవడం, టిఎల నిలుపుదల, ఇతర సమస్యల పరిష్కారానికి డిమాండ్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించే వరకూ సమ్మె కొనసాగుతుందని వైద్యులు స్పష్టం చేశారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా వైద్యులు నరసరావుపేటలోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం ఎదుట మంగళవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లలో (సిహెచ్‌సి) పని చేసే వైద్యులకు మూడేళ్లకే ప్రమోషన్లు కల్పిస్తున్నా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (పిహెచ్‌సి)లో రెండు దశాబ్దాలుగా పని చేస్తున్న తమకు ప్రమోషన్లు కల్పించడం లేదని ఆవేదన వెలిబుచ్చారు. ఎన్నో ఏళ్లపాటు పనిచేసిన వారు ప్రమోషన్ లేకుండానే రిటైర్ అవుతున్నారని చెప్పారు. ఇంక్రిమెంట్ ఇవ్వకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో విధులకు వెళ్తున్న 104 సంచార చికిత్స వైద్యులకు ఇవ్వాల్సిన రూ.5 వేల టిఎ మూడేళ్ల నుండి ఇవ్వడం లేదన్నారు. జీవో 99ను రద్దు చేయాలని, ఏజెన్సీలో పని చేస్తున్న వైద్యులకు గిరిజన భత్యం వర్తింప చేయాలని, కాలపరిమితి ప్రాతిపదికన ప్రమోషన్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. తాము ఉద్యోగంలో చేరినప్పుడు ఉన్నత విద్య అభ్యసించడం కోసం ఉన్న తగినంత కోటాను వెనక్కి తీసుకోవడం దుర్మార్గమన్నారు. క్లినికల్ పీజీ సీట్లు 30 శాతం నుండి 15 శాతానికి నాన్ - క్లినికల్ పీజీ సీట్లు తగ్గింపు వల్ల నష్టపోతున్నామన్నారు. ఈ అంశాలపై ప్రభుత్వం సత్వరం స్పందించాలని కోరారు.

వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్.. ముసుగుల్లో నిందితులు

ఆస్తి కోసం ప్రియునితో కలిసి హత్య

- చంపించి... రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే యత్నం
- భార్య, ప్రియుడు, మరొకరు అరెస్టు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఆస్తి కోసం తన ప్రియుడుతో కలిసి భర్తను హత్య చేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించిన ఘటన మేడికొండూరు మండలంలో ఆలస్యంగా వెలుగుచూసింది. సిసిటివి, సాంకేతిక పరిజ్ఞానంతో ఈ కేసును పోలీసులు ఛేదించారు. దీనిపై వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ వకుల్ జిందాల్ మంగళవారం వెల్లడించారు. గుంటూరు రూరల్ మండలం పెదపలకలూరు గ్రామానికి చెందిన చెన్నంశెట్టి గోవిందరాజు అనే ఆటో డ్రైవర్ గతనెల 19న తెల్లవారుజామున 4 గంటలకు పేరేచర్ల-పెదపలకలూరు రోడ్డులో తేజ గార్డెన్స్ సమీపంలో తారు రోడ్డుపై చనిపోయి పడి ఉండగా మృతుని తండ్రి సూర్యనారాయణ, అతని బంధువులకు అనుమానం వచ్చి మేడికొండూరు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తుళ్లూరు డిఎస్‌పి మురళీకృష్ణ పర్యవేక్షణలో ప్రత్యేక బృందాలు దర్యాప్తు చేపట్టాయి. సిసి కెమెరాల్లో ఒక అనుమానిత వ్యక్తి ఆటోను గుర్తించి ఆ ఆటో డ్రైవర్ ఇచ్చిన సమాచారం ప్రకారం నిందితుల వివరాలను కనుగొన్నారు. వీరిని విచారణ చేయగా గోవిందరాజును చంపినట్టు అంగీకరించారు.

మృతుడు గోవిందరాజుకు, లక్ష్మితో 15 ఏళ్ల క్రితం వివాహమైంది. గోవిందరాజు మద్యం తాగుతున్నాడని లక్ష్మి అతని నుండి విడిపోయి ఆరేళ్లుగా సత్తెనపల్లిలో ఉంటున్నారు. ఈ క్రమంలో కేటరింగ్ పనులకు వెళ్లే పేర్నెపాటి వెంకటేశ్వర్లుతో ▶ 2లో

మాట్లాడుతున్న లక్ష్మణరావు

అమెరికాకు లొంగుబాటు విధానాన్ని విడనాడాలి

అమెరికా సుంకాలు-దేశంపై ప్రభావం సదస్సులో మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

ప్రజాశక్తి-గుంటూరు

భారతదేశంలోకి అమెరికా వ్యవసాయ ఉత్పత్తులను దిగుమతి చేసుకుంటే దేశ వ్యవసాయ రంగానికి ఉరితాడు బిగించినట్టేనని మాజీ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ఆందోళన వ్యక్తం చేశారు. 'అమెరికా సుంకాలు-దేశంపై ప్రభావం' అంశంపై స్థానిక బ్రాడీపేటలోని సిపిఎం కార్యాలయంలో మంగళవారం సదస్సు సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి అధ్యక్షతన నిర్వహించారు. లక్ష్మణరావు మాట్లాడుతూ ఆక్వా ఎగుమతులపై 60 శాతం అమెరికా సుంకాల కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో ఆక్వా పరిశ్రమ తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని, దేశంలో 6.5 లక్షలు, మన రాష్ట్రంలో 4.5 లక్షల ఆక్వా రైతులు నష్టాలు చవిచూస్తున్నారని వివరించారు. ఆక్వా అనుబంధ పరిశ్రమల్లోనూ లక్షల మంది ఉపాధి క్షీణిస్తోందన్నారు. ఇండియాలో తయారయ్యే దుస్తుల్లో 65 శాతం అమెరికాకు ఎగుమతి అవుతాయని, ఇప్పుడు ఈ రంగం కూడా సంక్షోభంలో ఉందని చెప్పారు. ఇప్పుడు సినిమాలపై వందశాతం సుంకాలు ప్రకటించిందన్నారు. ఫార్మా, డైమండ్స్, చెప్పులు, వ్యవసాయ రంగాలు కూడా నష్టపోతున్నాయన్నారు. అమెరికా సుంకాలను చైనా దీటుగా ఎదుర్కొంటే భారతదేశం మాత్రం నోరుమెదపట్లేదని, అమెరికా కోసం దేశ ప్రయోజనాలను కూడా మోడీ తాకట్టు పెడుతున్నారని మండిపడ్డారు. అమెరికాలో భారీగా పండించే మొక్కజొన్న, పాలపొడి, పత్తి దిగుమతి చేసుకోవాలనే షరతుకు భారతదేశం ఒప్పుకోవాలని ▶ 2లో

భౌతికకాయం వద్ద నివాళులర్పిస్తున్న వైద్యులు

హైదరాబాద్ యువకుని అవయవదానం

నాగేంద్ర కుమార్ (ఫైల్)

ప్రజాశక్తి - మంగళగిరి

బ్రెయిన్ డెడ్ అయిన హైదరాబాద్ యువకుని అవయవదానం ఇద్దరికి కొత్త జీవితాన్నిచ్చింది. హైదరాబాద్‌లోని యూసఫ్‌గూడకు చెందిన ఐ.నాగేంద్రకుమార్ (21) మెదడులో రక్తనాళం పగిలిపోవడంతో గతనెల 25న మంగళగిరి ఎయిమ్స్‌లో చేర్చారు. అప్పటి నుండి వైద్య పరంగా ఎన్ని ప్రయత్నాలు చేసినా సఫలం కాకపోవడంతో బ్రెయిన్ స్టెమ్ డెడ్‌గా వైద్యులు సోమవారం ప్రకటించారు. అవయవదానం గురించి నాగేంద్ర కుమార్ తల్లిదండ్రులు తల్లిదండ్రులతో వైద్యులు మాట్లాడగా అనుమతించారు. దీంతో మంగళవారం రెండు మూత్రపిండాలను ఎయిమ్స్‌లోని ఇద్దరికి, కాలేయాన్ని మార్పిడి కోసం గుంటూరులోని ఆస్టర్ రమేష్ హాస్పిటల్స్‌కు అందించారు. అవసరమైన వారికి అమర్చడం కోసం కార్నియాలను విజయవాడలోని ఎల్‌వి ప్రసాద్ ఐ బ్యాంక్‌లో నిల్వకు తరలించారు. కాగా ఎయిమ్స్‌లో ఇది మూడో అవయవదానంగా వైద్యులు పేర్కొన్నారు. నాగేంద్రకుమార్ కుటుంబానికి ఎయిమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ ఆర్.నటరాజ్, ప్రొఫెసర్ దేసు రామమోహన్, తహశీల్దార్ దినేష్ రాఘవేంద్ర, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా అధికారి డాక్టర్ విజయ్ ప్రకాష్ అభినందించారు.

కాళ్లు, చేతులు చచ్చుబడి..

న్యాయం కోసం మంచంలోనే దీక్ష

ప్రజాశక్తి - కారంపూడి

విద్యుత్ శాఖాధికారులు నిర్లక్ష్యం కారణంగా ఏడాది కిందట ప్రమాదానికి గురైన యువకుడు మంచానికే పరిమితయ్యాడు. న్యాయం కోసం బాధితుడు 18 రోజులుగా మంచంలోనే దీక్ష చేస్తున్నా అధికారులు స్పందించడం లేదు. మండలంలోని పెదకొదమగుండ్ల గ్రామంలోని ఎస్సీ కాలనీకి చెందిన సాగర్‌బాబు ఏడాది కిందట విద్యుత్ పనులు చేసే క్రమంలో ప్రమాదానికి గురై కాళ్లు, చేతులు పని చేయడం లేదు. అతని పరిస్థితిని చూడలేని తండ్రిసైతం మానసికంగా కుంగిపోయి మృతిచెందాడు. ఈ క్రమంలో సొంతూళ్లో బతకలేని సాగర్ తన భార్య పుట్టూరైన నకరికల్లు మండలం చేజర్ల గ్రామానికెళ్లి అక్కడే 18 రోజులుగా దీక్ష కొనసాగిస్తున్నాడు. వామపక్ష పార్టీలు, ప్రజా, దళిత సంఘాలు సైతం మద్దతిచ్చాయి. జిల్లా గ్రీవెన్స్‌లోనూ విన్నవించారు. విద్యుత్ శాఖ జిల్లా అధికారులను కలవగా ఎఇ కోటేశ్వరరావు, లైన్ ఇన్‌స్పెక్టర్ ఎల్లయ్య, లైన్‌మెన్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ లైన్‌మెన్ పరబ్రహ్మాచారిపై శాఖాభరమైన విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని చెప్పారు. అయితే ఇంకా ఆలస్యమవుతోందని, దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి విచారణ చేపట్టాలని ఎంఆర్‌పిఎస్ పల్నాడు జిల్లా ఇన్‌ఛార్జి ఆర్.ప్రసన్నకుమార్ డిమాండ్ చేశారు.

ముగిసిన ఖరీఫ్

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణాతీరానికి వరద తాకిడి పెరగడంతో మరికొన్ని గ్రామాల్లో వరి పైర్లు నీట మునిగాయి. ఇంకా నష్టం అంచనాలు నిర్ధారించలేదు. ఈ ఏడాది ఎక్కువ మంది రైతులు ఈసారి వెదపద్ధతిలో సాగు చేశారు. కొంత మంది నాట్లు వేసే పద్ధతిని పాటించారు. జిల్లాలోని తాడికొండ, ప్రత్తిపాడు, పొన్నూరు నియోజకవర్గంలోని చేబ్రోలు, పెదకాకాని మండలాల్లో 53 వేల ఎకరాల్లో పత్తి సాగు చేస్తారని అంచనా ఉండగా ఇప్పటి వరకు 50వేల ఎకరాల్లో సాగు చేశారు. మరో 20 వేల ఎకరాల్లో ఇతర పంటలు సాగు చేశారు. 40 వేల ఎకరాల్లో మిర్చి సాగు చేయాల్సి ఉండగా రైతులు తటపటాయిస్తున్నారు. కేవలం 4 వేల ఎకరాల్లోనే మిర్చి సాగైంది. గతేడాది 3.34 లక్షల ఎకరాల్లో పంటల సాగు అంచనా వేయగా ఈ ఏడాది దీనిని 2.35 లక్షలకు తగ్గించారు. మొత్తంగా ఈ ఏడాది జిల్లాలో 96 శాతం భూముల్లో పంటలను సాగు చేశారు.

కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్‌గా పేరుకలపూడి ఎంపిటిసి నియామకం

ప్రజాశక్తి - దుగ్గిరాల

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్‌గా మండలంలోని పేరుకలపూడి గ్రామ ఎంపీటీసీ తాళ్ల అశోక్ యాదవ్‌ను నియమించినట్లు మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసినది. తనకు పదవీ లభించటానికి సహకరించిన మంత్రి నారా లోకేష్‌కు అశోక్ యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు మండలంలోని టిడిపి శ్రేణులు శుభాకాంక్షలు తెలిపాయి.

యువతి అదృశ్యంపై కేసు

ప్రజాశక్తి - తెనాలి

యువతి అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. చెంచుపేట ఇందిరానగర్ కాలనీకి చెందిన 22 ఏళ్ల యువతి సెప్టెంబర్ 26న విజయవాడలో కోచింగ్‌కి వెళుతున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు పోలీసులను ఆశ్రయించగా త్రీటౌన్ పోలీసులు మంగళవారం నమోదు చేశారు.

కొండవీడు కొండలో బాలుడు గల్లంతు

ప్రజాశక్తి-యడ్లపాడు

మండలంలోని కొండవీడు కొండ అటవీ ప్రాంతంలోని కొత్తపాలెం శివారులో ఉన్న క్వారీలో పడి మంగళ వారం ఒక బాలుడు గల్లంతు అయ్యాడు. పోలీసుల కథనం ప్రకారం గుంటూరు రూరల్ మండలం దాసరివారి పాలెంకు చెందిన తొమ్మిది మంది యువకులు మంగళవారం మధ్యాహ్నం కొత్తపాలెం శివారు పరిధిలోని క్వారీ గుంతలో ఈతకొట్టడానికి వెళ్లారు. 8మంది ఈత కొట్టి ఒడ్డుకు చేరుకున్నారు. అదే గ్రామా నికి చెందిన షేక్ మస్తాన్ కుమార్డు మాబు (15) క్వారీలో గల్లం తయ్యాడు. యనమదల జెడ్‌పి హైస్కూలులో 8వ తరగతి చదువుతున్న మాబూ కోసం గాలిస్తున్నారు. సమాచారం అందుకున్న చిలకలూరిపేట సిఐ సుబ్బానాయుడు, ఎస్ఐ శివ రామకృష్ణ ఘటన స్థలానికి వెళ్లి బాలుడి ఆచూకి కోసం గాలిస్తున్నారు.

కొనసాగుతున్న గాలింపు చర్యలు

ప్రజాశక్తి నకరికల్లు

సాగర్ మెయిన్ కెనాల్‌లో ఈతకు దిగి ఇద్దరు విద్యార్థులు గల్లంతైన విషయం తెలిసిందే. మంగళవారం ఉదయం నుంచి ఎస్ డి ఆర్ ఎఫ్ సిబ్బంది గుండ్లపల్లి వద్ద నుండి చేజర్ల వరకు గాలింపు చర్యలు చేపట్టినా విద్యార్థుల ఆచూకీ తెలియలేదు. సంఘటనా స్థలం వద్ద కుటుంబసభ్యుల రోదనలు మిన్నంటాయి. ఎస్సై సతీష్ మాట్లాడుతూ విద్యార్థుల ఆచూకీ కోసం తీవ్రంగా శ్రమిస్తున్నామని బుధవారమూ గాలిస్తామని తెలిపారు.

పరిసరాలతోపాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలి

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత శుభ్రత పాటించాలని డి.బి.ఆర్‌సి ప్రత్తిపాడు కో-ఆర్డినేటర్ కూరపాటి నిర్మలా అన్నారు. గుంటూరు రూరల్ మండలం పెద్ద పలకలూరు గ్రామం బుడబుక్కల కాలనీలో 'స్వచ్ఛత హీసేవ' కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రత, వ్యాధి నివారణపై వివరించారు. దోమల ద్వారా వ్యాపించే వ్యాధుల నివారణ, బహిష్టు సమయంలో పరిశుభ్రత పాటించాల్సిన అవసరమని, కాలుష్య కారకాలు, సురక్షిత తాగునీటి వినియోగంపై అవగాహన కల్పించారు. నీటిని నేరుగా తాగకుండా ఫిల్టర్ చేసిన నీరు లేదా క్లోరిన్ చేయబడిన నీటిని మాత్రమే ఉపయోగించాలని సూచించారు. నీటిని మూతపెట్టిన పాత్రల్లో నిల్వ చేయడం, పిల్లలు మరియు జంతువుల నుండి దూరంగా ఉంచడం, ఎత్తైన ప్రదేశంలో భద్రంగా ఉంచడం, చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు.

ఆస్తి కోసం ప్రియునితో కలిసి హత్య

(మొదటి పేజీ తరువాయి)

పరిచయం ఏర్పడి వివాహేతర సంబంధానికి దారితీసింది. భర్త నుంచి ఆస్తిని రాబట్టుకోవడానికి అతన్ని చంపాలని వెంకటేశ్వర్లును లక్ష్మి కోరగా ఆయన అంగీకరించాడు. తన స్నేహితుడు షేక్ ఖాసిం సైదాతో కలిసి గతనెల 18న మధ్యాహ్నం ఒంటి గంటకు మద్యం తాగేందుకు వెళదామని చెప్పి గోవిందరాజును ఆటోలో ఎక్కించుకుని బయటకు తీసుకువెళ్లారు. నరసరావుపేట, ఫిరంగిపురంలో మార్గంలో సాతులూరు-పెదరెడ్డిపాలెం గ్రామాల మధ్యలో గల సాగర్ కాల్వ పక్కన కూర్చొని మద్యం తాగుతుండగా గోవిందరాజును వెంకటేశ్వర్లు, ఖాసిం కలిసి తీవ్రంగా కొట్టారు. తరువాత అతని మొలతాడుతో గొంతుకు బిగించారు. కొంచెం స్పృహ తప్పడంతో అతన్ని ఆటోలో సత్తెనపల్లి మండలం అబ్బూరు శివారులోని మర్రి చెట్టు వద్దకు తీసుకెళ్లారు. అనంతరం ఆటోకు మెడను గట్టిగా నొక్కి పెట్టి హత్య చేశారు. ఈ విషయాన్ని లక్ష్మితో వెంకటేశ్వర్లు ఫోన్‌లో చెప్పగా శవాన్ని ఎక్కడైనా రోడ్డుపై పడేసి రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించాలని సూచించింది. దీంతో వారు మృతదేహాన్ని ఆటోలో పెట్టుకుని పేరేచర్ల వద్దకు తెచ్చి 19వ తేదీన తెల్లవారుజామున 2.30 గంటలప్పుడు పడేశారు. ఈ కేసులో నిందితులైన లక్ష్మి, వెంకటేశ్వర్లు, ఖాసీం సోమవారం సత్తెనపల్లి నుండి గుంటూరుకు వస్తుండగా వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు అరెస్టు చేశారు. దర్యాప్తులో ప్రతిభ చూపిన డీఎస్పీ ముళీకృష్ణ, మేడికొండూరు సిఐ నాగూర్ మీరా సాహేబ్, ఎస్ఐలు ఖాజీబాబు, సుబ్బారావు, సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

అమెరికాకు లొంగుబాటు విధానాన్ని విడనాడాలి

(మొదటి పేజీ తరువాయి)

అమెరికా ఒత్తిడి చేస్తోందని, ఇదే జరిగితే దేశానికి కోలుకోలేని నష్టమని వివరించారు. 60 శాతంపైగా ప్రజలు ఆధారపడిన వ్యవసాయ రంగంలో తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొటుందని, గ్రామీణ ప్రజలు ఉపాధి కోల్పోతారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అమెరికాతో అంటకాగే విధానానికి స్వస్థి పలికి మనకు సహకరించే దేశాలతో సంబంధాలు మెరుగుపరుచుకోవాలని, ముఖ్యంగా దేశీయ మార్కెట్లను అభివృద్ధి చేసుకోవాలని, వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యమివ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రొఫెసర్ డిఎఆర్ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ 2016 ఎన్నికల నుండే ట్రంప్ సంకుచిత విధానాన్ని పాటిస్తున్నాడని అన్నారు. ఒకప్పుడు ఫ్రీ ట్రేడ్ అని, ఇప్పుడు సుంకాలు వేస్తున్నారన్నారు. దేశాల మధ్య ఎగుమతులు, దిగుమతులు అసరాల ప్రాతిపదికన కాకుండా రాజకీయ అంశాలకే ప్రాధాన్యత ఇస్తున్నారన్నారు. ట్రంప్ అనుసరిస్తున్న విధానాలనే దేశంలో మోడీ అనుసరిస్తున్నాడని, సుంకాల నేపథ్యంలో రాబోయే కాలంలో దేశానికి జరుగుతున్న నష్టాన్ని, పరిణామాలను ప్రతి ఒక్కరూ గమనించాలని కోరారు. సదస్సులో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.నళినీకాంత్ పాల్గొన్నారు.

వైస్ ఎంపిపి గుమ్మడి చంద్రం మృతి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని గొల్లపాలేనికి చెందిన వైస్ ఎంపీపీ గుమ్మడి చంద్రం(71) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఈయన కొద్ది రోజులుగా గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూతున్నారు. ఆయకు భార్య, ఒక కుమారుడు, ఐదుగురు కుమార్తెలు ఉన్నారు. భౌతికకాయాన్ని పలువురు సందర్శించి నివాళు లర్పించారు. వీరిలో మార్పులు శివరామిరెడ్డి, గొల్లపాలెం సర్పంచి దాసరి మిల్కీయా, స్వర్ణ చిన్నప్ప, హేమలత రెడ్డి, పెరికల్ చిన్నా, అంజిరెడ్డి, బద్దూరి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

రూ. 100 కోసం కత్తితో దాడి

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

వంద రూపాయల కోసం ఇరువురు గొడవపడి ఒకరిపై కత్తితో దాడి చేసిన ఘటన పట్టణంలో మంగళవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణంలోని హైస్కూల్ సెంటర్‌లో ఉన్న వీరభద్ర చికెన్ షాప్‌లో పని చేస్తున్న రియాజ్ జానీబాషా ఇరువురి మధ్య రూ.100లకోసం గొడవ జరిగిందని ఆవేశంతో రియాజ్ జానీబాషాపై కత్తితో దాడి చేశాడని తెలిపారు. గాయపడ్డ జానీబాష పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు స్నేహితులు వెంటనే జానీ బాషను స్థానిక ప్రైవేట్ వైద్యశాలకు తరలించారు. జరిగిన ఘటనపై పట్టణ ఎస్సై శివనాగరాజు ఘటనా స్థలం వద్దకు వెళ్లి స్థానికులను విచారించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తానని తెలియజేశారు.

దుర్గాదేవి అలంకారంలో అమ్మవారు

ప్రజాశక్తి - పెదకాకాని

మండల కేంద్రమైన పెదకాకానిలోని శివాలయంలో దసరా ఉత్సవాలలో భాగంగా 9వ రోజు భ్రమరాంబ అమ్మవారు దుర్గాదేవిగా భక్తులకు దర్శన మిచ్చా రు. దేవ స్థానానికి వచ్చి న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు సిబ్బంది పర్యవేక్షించారు.

పౌర హక్కులపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

ప్రతి ఒక్కరు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉండాలని తహశీల్దార్ సుజాత అన్నారు. మంగళవారం పౌరహక్కుల దినోత్సవం ప్రత్తిపాడు మండల కేంద్రం లోని వైయస్ఆర్ఎస్‌సి ఎస్‌టి కాలనీలో నిర్వహించారు. తహశీల్దార్ మాట్లాడుతూ పౌరులందరికీ రాజ్యాంగం సమాన హక్కులు కల్పిం చిందన్నారు. ఒకరు ఇంకొకరిపై వివక్ష చూపి తే చట్టారీత్యా నేరం అవుతుందన్నారు. ఆర్ఐ దినకర్ రాజ్యాంగం ద్వారా కల్పించిన పౌర హక్కులు వినియోగం గురించి అవగాహన కల్పించారు. ఎఎస్ఐ అబ్దుల్ రెహమాన్ మాట్లాడుతూ హక్కులకు ఎలాంటి భంగం కలిగించకుండా జీవించాలన్నారు. వీఆర్ఓలు ప్రసన్న, రఫీ పాల్గొన్నారు.

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి-తెనాలి రూరల్

ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు ముఖ్య మంత్రి సహాయనిధి ఎంతగానో తోడ్పడుతుందని కృష్ణ-గుంటూరు ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల శాసన మండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్ అన్నారు. తెనాలి నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఆరుగురు లబ్ధిదారులకు రూ.5.35 లక్షల చెక్కులను ఆయన మంగళవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ వైద్య సహాయం నిమిత్తం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ఆర్థికంగా భరోసా కల్పిస్తుందన్నారు. ప్రజారోగ్యానికి ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని చెప్పారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్లు గుంటూరు జిల్లా, గుంటూరు నగరం, లక్ష్మీపురం, 4వలైను, డోరు నెం.5-91-26రు రాయపాటి సాంబశివరావు గారి కుమారుడు రాయపాటి రంగారావు మరియు గుంటూరు జిల్లా, గుంటూరు నగరం, పట్టాభిపురం, పాత మిలటరీ కాంటిన్ బిల్డింగ్, న్యూ ఎవెలాస్ హెయిర్ సెలూన్, రవీంద్రనగర్, 3వ లైను, రాజ్యలక్ష్మీ టవర్స్, ఫ్లాట్ నెం.202రు బొలగాని నారాయణ గారి కుమారుడు బొలగాని వెంకట శివరావు గార్ల సూచనల మేరకు ది.28-09-2025న నా యొక్క క్లయింట్లు అయిన రాయపాటి రంగారావు మరియు బొలగాని వెంకట శివరావులు గుంటూరు సిటీ, అరండల్‌పేటలో జిరాక్స్ సెంటర్ నందు ఈ క్రింది తెలియజేసిన ఒరిజినల్ దస్తావేజులు జిరాక్స్ కాపీలు తీయించుకొని వారి స్వగృహానికి మోటార్ సైకిల్‌పై వెళ్ళుచుండగా, సదరు ఒరిజినల్ దస్తావేజులు కలిగి వున్న బ్యాగ్ పోయినది. సదరు బ్యాగ్ నందు ఈ క్రింది తెల్పిన ఒరిజినల్ దస్తావేజులు కలవు.

(1) దస్తావేజు నెం.3533 / 1988, (2) దస్తావేజు నెం. 3534 / 1988, (3) దస్తావేజు నెం. 3535 / 1988, (4) దస్తావేజు నెం.3536/ 1988, (5) దస్తావేజు నెం. 3543 / 1988, (6) దస్తావేజు నెం.3545 /1988, (7) దస్తావేజు నెం.3546/1988, (8) దస్తావేజు నెం. 3549 / 1988.

కావున పై తెలిపిన ఒరిజినల్ దస్తావేజులు దొరికినవారు ఈ క్రింది అడ్రస్సుకు గాని లేదా నా క్లయింటుకు గాని తెచ్చిన ఇచ్చిన యెడల తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
బి. రమేష్, అడ్వకేట్,
డోరు నెం.4-5-62, సాయిబాబారోడ్డు,
విద్యానగర్, గుంటూరు. సెల్ :7893115011

మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు జూనియర్ సివిల్‌జడ్జి కోర్టు
O.S. No. 838/2020

Between :
Canara Bank, Venkateswara Puram Branch, Rep. by its Senior Manager, Vijayawada ..... Plaintiff
And
1) Padilam Likhita Sai, D/o Sridhar, R/o D.No. 1-5-5, Nayudu Bazaar, Atmakuru-522503, Mangalagiri Mandal, Guntur District
2) Padilam Uma W/o Sridhar, R/o D.No. 1-5-5, Nayudu Bazaar, Atmakuru-522503, Mangalagiri Mandal, Guntur District ..... Defendants

పై నెంబరు దావా వాది బ్యాంకు వారు మీ పై రూ. 1,47,032-83 పైసలుకు వడ్డీ ఖర్చులు వగైరాలు రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా దాఖలు చేసివున్నారు. సదరు దావాలో మీకు ఎట్టి అభ్యంతరాలు వున్న యెడల తెలుపుకునే నిమిత్తం ది. 8-10-2025వ తేదీ ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట మీరు స్వయంగా గానీ, లేక న్యాయవాది ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపకోవలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించ బడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

ఇట్లు
శ్రీ దాసు త్రివిక్రమ వ్యాస్,
వాది బ్యాంకు తరపు న్యాయవాది,
స్వామి స్ట్రీట్, గాంధీనగర్,
విజయవాడ. **విజయవాడ - 520003.**
ది.20-9-2025 **సెల్ నెం. 98482 07621**

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో
ఓం.యస్.నెం.771/2023

బిట్వీన్:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా,మెయిన్ బ్రాంచ్, గుంటూరు తరపున డిప్యూటీ బ్రాంచ్ మేనేజర్...వాది
మరియు
నంబూరి నారాయణ రావు వగైరా....ప్రతివాదులు
టు,
డి-1: నంబూరి నారాయణ రావు, తండ్రి.వెంకటదాసు, నివాసం.డోర్ నెం.3-28-41/4, 3వలైను బృందావన్ గార్డెన్స్,వైట్ హౌస్ అపార్ట్ మెంటు ఎదురు, పట్టాభిపురం, గుంటూరు- (సిటీ & జిల్లా)-522006
డి-2 : పెనుమూడి వెంకటేశ్వర రావు, తండ్రి.రామ కృష్ణ, నివాసం.జడ్.పి.క్వార్టర్స్, సి-15, యం.డి.ఓ. ఆఫీసు ప్రక్కన,కన్నా వారి తోట, గుంటూరు (సిటీ & జిల్లా)-522004

పై నెంబరు దావాలో ప్రతివాదులు అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:08-10-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:08-10-2025

ఆత్మకూరి ప్రదీప్ కుమార్,
వాది తరపు అడ్వకేట్,
సంపత్ నగర్, గుంటూరు.

హత్యాయత్నం కేసులో వైస్ ఎంపిపి భర్త అరెస్టు

ప్రజాశక్తి - తాడికొండ

ఆస్తి తగాదాల నేపథ్యంలో తాటికొండ వైస్ ఎంపీపీ రెడ్డి త్రివేణి , భర్త రెడ్డి సత్యనారాయణను తన అనుచరులను అరెస్టు చేసిన ఘటన మంగళవారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాలు ప్రకారం బడేపురం గ్రామానికి చెందిన తాడిశెట్టి శ్రీనివాసరావుకు, రెడ్డి సత్యనారాయణకు గత కొంతకాలంగా ఆస్తి వివాదాలు నెలకొని ఉన్నాయి. లారీ డ్రైవర్‌గా జీవనం సాగిస్తున్న రెడ్డి సత్యనారాయణ శ్రీనివాస రావుని అడ్డు తొలగిస్తే ఆస్తి అంతా తనకే వస్తుందని భావించి పథకం రచించాడు. నరసరావుపేటకు చెందిన మంటి అఖిల్ కుమార్, ఓర్సు నాగరాజు, దూదేకుల మస్తాన్వలితో సుపారి కుదుర్చుకున్నాడు. ఈనెల 20వ తేదీన తాడికొండ చింత చెట్టు వద్ద ఆటోలో ఉన్న శ్రీనివాసరావును నిడుముక్కల ఆటో బాడుగకు మాట్లాడుకున్నారు. బడేపురం గ్రామం దాటిన తర్వాత గ్రామ పొలిమేరలో అఖిల్ కుమార్ మత్తు ఇంజక్షన్ ఇచ్చి శ్రీనివాసరావును చంపే ప్రయత్నం చేశాడు. ఈనెల 24న పోలీస్ స్టేషన్లో శ్రీనివాసరావు ఫిర్యాదు చేశాడు. నిందితులైన రెడ్డి సత్యనారాయణ, అఖిల్ కుమార్, నాగరాజు, మస్తాన్వలిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరిచినట్లు వారికీ 14 రోజులు రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు.

మహారాజశ్రీ నరసరావుపేట 13వ అదనపు జిల్లా జడ్జి గారి కోర్టులో

MVOP 90/2022

బిట్వీన్:
తవ్వ శ్రీనివాసరావు మరియు ఇతరులు... పిటీషనర్స్
మరియు
కోటి కూనరెడ్డి మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్
To,
R1 : కోటి కూనరెడ్డి, S/o సీతారామిరెడ్డి, R/o 3వ లైన్, గణపతి నగర్, సాయిబాబా రోడ్, గుంటూరు. (బస్ నెం.AP16W 2967 డ్రైవర్)
R2 : రాచమల్లి అంజిరెడ్డి S/o వెంకట రెడ్డి, R/o 4-5-94/1, 5వ లైన్, కొరెటిపాడు, గుంటూరు. (బస్ నెం.AP16W 2967 యజమాని)

పై నెంబరు పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం ఎన్నిసార్లు నోటీసులు పంపినను మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా పై కోర్టువారి ఎదుట ది. 24-10-2025న ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, లేదా మీ న్యాయవాది ద్వారా గానీ హాజరు కాబడి మీకు గల ఆక్షేపనలు తెలుపుకొన వలెను. లేనియెడల మీకు పరోక్షంగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదాతేది : 24-10-2025 **ఇట్లు**

బి.సురేష్‌కుమార్,
అడ్వకేట్, నరసరావుపేట.
సెల్ : 9949934346

నోటీసు
మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.ఎ.నెం.392/2024 ఇన్ ఒ.యస్.నెం.28/2022

బిట్వీన్:
కూరాకుల శ్రీనివాస రావు ...పిటీషనరు/ వాది
మరియు
గుఱ్ఱాల రమణారావు వగైరాలు ....రెస్పాండెంట్లు/ప్రతివాదులు
టు,
R-1/D-1: గుఱ్ఱాల రమణారావు, S/o.ప్రభాకర రావు, R/o.C/o.యర్రంశెట్టి రవి, ముత్యాల రెడ్డి నగర్ 12వలైను, చైతన్యపురి ఎక్స్ టెన్షన్, గుంటూరు.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.పిటీషనులో 1వ రెస్పాండెంటు అయిన మీకు పై కోర్టు వారి నుండి ఎన్ని సార్లు నోటీసులు పంపించినను ముట్టనందున మీకు నోటీసులు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని శ్రీ కోర్టు వారు ది.24-10-2025కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి యెదుట మీరు స్వయంగా కాని లేదా మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు.లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:24-10-2025

కేసానుపల్లి వెంకట శ్రీరామ్ సుబ్బారావు,
పిటీషనరు/ వాది తరపు అడ్వకేట్,
6/4 అరండల్ పేట, గుంటూరు,
సెల్. 9849187315

దావా సమన్లు
మహారాజశ్రీ సత్తెనపల్లి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో
ఒ.యస్.నెం.342/2022

బిట్వీన్:
గోకవరపు లక్ష్మి సుశీల .... వాది
మరియు
నందిగామ లలిత కుమారి ..... ప్రతివాది
టు,
నందిగామ లలిత కుమారి, భర్త .పిచ్చయ్య నివాసం.క్రోసూరు రోడ్డు, అమరావతి (గ్రామం & మం) గుంటూరు జిల్లా, ప్రస్తుతం పల్నాడు జిల్లా -522421

పై నెంబరు దావాలో వాది, తనకు రావాల్సిన ప్రామీసరీ నోటు బాకీ వసూలు నిమిత్తం దాఖలు చేయగా సదరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:14-10-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:14-10-2025

మట్టుపల్లి వెంకట సుబ్బా రావు,
వాది తరపు అడ్వకేట్,
9వలైను అరండల్ పేట, గుంటూరు.

జనరల్ నోటిస్
మహారాజ శ్రీ గురజాల సివిల్ జడ్జ్ (సీనియర్ డివిజన్) గారి కోర్ట్ లో
ఐ.పి. నెం: 34/2025

బిట్వీన్ :
బత్తుల పుల్లారావు .... పిటిషనర్
మరియు
1. తేలుకుట్ల భూలక్ష్మి మరియు 30 మంది ఇతరులు ......రెస్పాండెంట్స్
To;
R1) తేలుకుట్ల భూలక్ష్మి W/o అంజి బాబు, R/o డోర్ నెం. 10-4-23, అభయ హాస్పిటల్ వెనుక, రాజు బజార్, పిడుగురాళ్ళ టౌన్ & మండలం పల్నాడు జిల్లా.
R2) మోరబోయిన వీరయ్య, S/o చెంచయ్య, R/o డోర్ నెం.4-5, పాండురంగా బజార్, మోర్జంపాడు గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R3) తాటికొండ లక్ష్మిరాజ్యం, W/o శ్రీనివాసరావు, R/o డోర్‌నెం.4-25, పాండు రంగా బజార్, మోర్జంపాడు గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా
R4) పెరుగు శ్రీనివాసరావు S/o యల్లమంద R/o డోర్ నెం.3-12, పిన్నెల్లి గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R5) యామర్తి నరసింహారావు S/o చిన్న కోటయ్య R/o డోర్ నెం.12-4, శ్రీ రుక్మినిపురం గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R6) బనావతి శ్రీనివాసరావు S/o పెద సైదా R/o డోర్ నెం.2-11, శ్రీ రుక్మినిపురం గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R7) కుర్రా దుర్గయ్య S/o నాయుడు, R/o డోర్ నెం. 4-18, రాములవారి వీధి, శ్రీ రుక్మినిపురం గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R8) కుర్రా నరసింహారావు S/o వెంకటేశ్వర్లు, R/o డోర్ నెం.10-4, రాముల వారి వీధి, శ్రీ రుక్మినిపురం గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R9) కట్టెబోయిన అళివేలు, W/o వెంకటేశ్వర్లు, R/o డోర్ నెం. 4-18, వాటర్ ట్యాంక్, శ్రీ రుక్మినిపురం గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R10) పటాన్ ఖాజా వలీ, S/o మోహిద్దీన్, R/o డోర్ నెం. 5-28, శ్రీ రుక్మినిపురం గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R11) దివ్వెల నాగేశ్వర రావు, S/o కోటయ్య, R/o డోర్ నెం. 7-1/8, పిడుగురాళ్ళ టౌన్ మరియు మండలం, పల్నాడు జిల్లా.
R12) తుళ్ళిబిల్లి వెంకట రామయ్య S/o అంకమ్మ రావు, R/o డోర్ నెం. 2-6, శ్రీ రుక్మినిపురం గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R13) దున్నా మహేశ్, S/o యేసు, R/o డోర్ నెం. 12-4, మాదిగ పల్లే, శ్రీ రుక్మినిపురం గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R14) షేక్ నాగుర్ బి, W/o హాసన్ సాహెబ్, R/o డోర్ నెం. 5-71,చెక్ పోస్ట్ సెంటర్, వినుకొండ రోడ్ కారంపుడి గ్రామం మరియు మండలం పల్నాడు జిల్లా.
R15) బత్తుల వీరనారాయణ, S/o పెద పుల్లయ్య R/o డోర్ నెం.2-8, పోలేరమ్మ గుడి దగ్గర, మిరియాల గ్రామం, కారంపుడి మండలం, పల్నాడు జిల్లా.
R16) జమ్ము పాపయ్య, S/o చిన్న కోటయ్య, R/o డోర్ నెం. 6-8, పిల్లుట్ల గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R17) ముంగి కోటేశ్వరరావు, S/o గోపయ్య, R/o డోర్ నెం. 6-2, పిల్లుట్ల గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R18) కుర్రా సత్యానారాయణ, S/o రామయ్య, R/o డోర్ నెం. 2-8, శ్రీ రుక్మినిపురం గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R19) పాలపాటి కుమార్, S/o ఆంజనేయులు, R/o డోర్ నెం. 4-5-12, రైల్వే స్టేషన్ రోడ్ మున్సిపల్ ఆఫీసు యెదురు పిడుగురాళ్ళ టౌన్ మరియు మండలం పల్నాడు జిల్లా.
R20) మద్దిరాల గోపి, S/o పుల్లయ్య, C/o గాలినరసింహ రావు, R/o మోర్జంపాడు గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R21) యాదల కొండలు, S/o దేవయ్య, R/o డోర్ నెం. 12-18, పోలేరమ్మ గుడి దగ్గర, మిరియాల గ్రామం, కారంపుడి మండలం, పల్నాడు జిల్లా.
R22) దారెడ్డి వేంకటేశ్వర రెడ్డి S/o కోటీ రెడ్డి, R/o డోర్ నెం. 12-4, మసీదు వెనుక మిరియాల గ్రామం, కారంపుడి మండలం, పల్నాడు జిల్లా.
R23) అంగిరేకుల వెంకట్రావమ్మ W/o వెంకటేశ్వర్లు, R/o డోర్ నెం. 12-3, మల్లారెడ్డి గూడెం గ్రామం, చింతలపాడు మండలం నల్గొండ జిల్లా.
R24) జంపు శ్రీనివాసరావు, S/o కోటేశ్వర రావు, R/o డోర్ నెం. 8-4, పిల్లుట్ల గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R25) జంపు శ్రీనివాసరావు, S/o పాపయ్య, R/o డోర్ నెం.18-2, పిల్లుట్ల గ్రామం, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R26) రామవత్ లక్ష్మణ్ నాయక్, S/o కోట్యా నాయక్, R/o డోర్ నెం.2-11, నాగేశ్వరపురం తండా, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R27) బనావత్ కొండా, S/o బాలాజి నాయక్, R/o డోర్ నెం. 3-22, నాగేశ్వరపురం తండా, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R28) రామవత్ శ్రీనునాయక్, S/o లక్ష్మణ్ నాయక్, R/o డోర్ నెం.2-12, నాగేశ్వరపురం తండా, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R29) రామవత్ సాంబ నాయక్, S/o లక్ష్మణ్ నాయక్, R/o డోర్ నెం.2-12, నాగేశ్వరపురం తండా, మాచవరం మండలం, పల్నాడు జిల్లా.
R30) యెనుముల శ్రీనివాసరెడ్డి, S/o అజిత్ రెడ్డి, R/o మిర్చి యార్డ్ ప్రక్కన, గుంటూరు టౌన్, గుంటూరు జిల్లా.
R31) అఫిషియల్ రిసీవర్, డిస్ట్రిక్ట్ కోర్ట్ కాంప్లెక్స్ గుంటూరు.

పై నెంబర్ ఐ.పి లోని పిటిషనర్ తనను ఇన్సాల్వెంట్ గా డిక్లేర్ చేయమని కోరుతూ పిటిషన్ దాఖలు చేసియున్నందున సదరు పిటిషన్ పై ఎవరైనా ఆక్షేపణలు ఉన్న యడల తెలుపుకొనవలసినదిగా కోరుతూ శ్రీ కోర్ట్ వారు జనరల్ నోటీస్ నిమిత్తం ది. 06-10-2025 వాయిదా వేసినారు. కావున సదరు వాయిదా తేదీన ఉదయం 10:30 గం.ని లకు స్వయంగా కానీ లాయర్ గారి ద్వారా కానీ శ్రీ పై కోర్టు వారి ఎదుట హాజరై తమకు గల ఆక్షేపణలు తెలియచేయగలరు.లేని ఎడల మీ పరోక్షమున తీర్మానము చేయుదురని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్ట్ వారి ఉత్తర్వుల ప్రకారము)
వాయిదా ది. 06-10-2025.

వి. పాపారావు,
సి హెచ్.సురేష్
పిటిషనర్ తరపు న్యాయవాదులు
గురజాల, పల్నాడు జిల్లా

బీహార్ యువ కార్మికుడు ఆత్మహత్య

ప్రజాశక్తి - పెదకాకాని

మండల పరిధిలోని నంబూరు గ్రామంలో మంగళవారం బీహార్‌కు చెందిన సంతోష్ (25) ఆత్మహత్య చేసుకున్న సంఘటన చోటు చేసుకుంది. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం బీహార్‌కు చెందిన సంతోష్ రెండువారాల క్రిందట కూలి పనుల నిమిత్తం నంబూరు గ్రామంలో గది అద్దెకు తీసుకుని ఉంటున్నాడు. రోజు వారీ పని చేసుకుని సోమవారం రాత్రి గది గడియపెట్టుకుని నిద్రించాడు. ఉదయం ఎంతసేపటికీ తలుపు తీయకపోవడంతో స్థానికులు కిటికీని తెరిచి చూడగా ఉరి వేసుకుని ఉండడం గమనించారు. వెంటనే పోలీసులకు సమాచారం అందించ డంతో గ్రామస్తుల సహకారంతో తలుపు బద్దలు కొట్టి మృతదేహాన్ని పోస్ట్మార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

వింత సర్పాలతో గ్రామస్తులు కంగారు

ప్రజాశక్తి - కొల్లిపర

మండలంలోని బొమ్మువాని పాలెం గ్రామంలో మంగళవారం వింత ఆకారంలో ఉన్న ఉన్న రెండు పాములు గ్రామంలోనికి రావడంతో స్థానికులు భయపడ్డారు. కృష్ణ పరివాహ ప్రాంతమైన బొమ్మువాని పాలెం గ్రామం పొలాల్లోనికి వరద నీరు చేరడంతో విష సర్పాలు గ్రామంలోకి వస్తున్నాయని వారు తెలిపారు. అయితే ఈ పాములకు రెండు వైపులా తలకాయలు ఉన్నాయి. ఇటువంటి పాములను ఎప్పుడు చూడలేదని స్థానికులు తెలిపారు. వాటిని గోనె సంచిలో బంధించి అటల్ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చినట్లు గ్రామస్తులు తెలిపారు.

ఇందిరానగర్‌లో కొండచిలువ కలకలం

అడవిని తలపిస్తున్నా పట్టించుకోని అధికారులు

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణం లోని ఇందిరానగర్‌లో మంగళ వారం ఇంటిలోకి కొండచిలువ రావడంతో కాలనీ వాసులు ఆందోళన చెందారు. వారు తెలిపిన వివరాల ప్రకారం మంగళగిరి పట్టణంలోని ఇందిరానగర్ తూర్పు వైపున ఆరవ ఏపీఎస్పీ బెటాలియన్ ఫెన్సింగ్ వేసి ఉన్నారు. ఫెన్సింగ్ లోపల విపరీతమైన పిచ్చి మొక్కలతో అడవిని తలపిస్తున్నాయి. ఎన్నో సంవత్సరాలుగా తాము ఇక్కడ నివాముంటున్నామని, ఇళ్లలోకి విష సర్పాలు, కొండచిలువలు వస్తున్నాయని తెలిపారు. గతంలో అధికారులు పట్టించుకుని చుట్టుపక్కల ఉన్న పిచ్చి మొక్కలను తొలగించే చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం ఈ సంవత్సరం ఈ చర్యలు తీసుకోకపోవడం వలన ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు తెలిపారు. ఏపీఎస్పీ ఉన్నతాధికారుల దృష్టికి, మంగళగిరి కార్పొరేషన్ అధికారుల దృష్టికి పలుమార్లు సమస్యలను తెలిపినా వాళ్లు పిచ్చిమొక్కలు తొలగించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొండ వైపు ఇందిరానగర్ ఆనుకొని ఉన్న చెట్లను తొలగించవలసిందిగా కోరుతున్నారు. అదికాక చుట్టుపక్కల వారంతా చెత్తాచెదారం తీసుకొచ్చి లోపల వేయడం వలన దోమలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆ ప్రాంత ప్రజలు వాపోయారు. దోమ కాటు గురై అనారోగ్యానికి కూడా గురవుతున్నట్లుగా తెలిపారు. విష సర్పాల వలన ప్రమాదం జరగ ముందే అధికారులు చెట్లను తొలగించాలని కోరుతున్నారు.

దావా సమన్లు
మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్)వారి కోర్టులో
ఓం.యస్.నెం.1716/2022

బిట్వీన్:
చెరుకుల రామకృష్ణా రెడ్డి ..వాది
మరియు
సానికొమ్ము సుబ్బారెడ్డి ....ప్రతివాది
టు,
సానికొమ్మ సుబ్బారెడ్డి, తండ్రి.వెంకట రెడ్డి, నివాసం. ఫ్లాటు నెం.101, శ్రీ సాయి ఎన్ క్లేవ్ విల్లా అపార్టుమెంట్స్ పుచ్చల డ్రసెస్ ప్రక్కన,గుంట గ్రౌండ్ ఎదురు,నాజ్ సెంటర్,గుంటూరు- (సిటీ & జిల్లా).

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:29-10-2025 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని లేక మీ వకీలు గారి ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకొనగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించ బడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:29-10-2025

వింత రవి సంజీవరెడ్డి,
వాది తరపు అడ్వకట్,
షాపు ఎంప్లాయిస్ కాలనీ,గుంటూరు.

కొండవీడు కోటలో విత్తన బంతులు

ప్రజాశక్తి - యడ్లపాడు

ప్రకతి పరిరక్షణ, పర్యావరణ హితం, పచ్చదనం పెంపకం లక్ష్యంగా ఫిరంగిపురం గ్రీన్ వారియర్స్ ఆధ్వర్యంలో మంగళవారం కొండవీడు ఘాట్‌రోడ్, కొండ ప్రాంతంలో 500 సీడ్ బాల్స్‌ను వేశారు. కోటప్పకొండ తదితర ప్రాంతాల్లో కొనుగోలు చేసిన మర్రి, చింత, తుమ్మ, తురాయి, రామఫలం, సీతాఫలం వంటి విత్తనాలను తెచ్చి సారవంతమైన ఎర్రమట్టితో సీడ్‌బాల్స్‌ను రూపొందించారు. వీటిని అటవీశాఖ అనుమతితో గ్రీన్‌వారియర్స్ సభ్యులు, వాలంటీర్లు ఆయా ప్రదేశాల్లో చల్లారు. కార్యక్రమంలో గ్రీన్‌వారియర్స్ సభ్యులు విశ్రాంత ఉపాధ్యాయులు ఫ్రాన్సిస్, కొండవీడు హైస్కూల్ టీచర్ డాక్టర్ షేక్ జున్నుసాహెబ్, కొండవీడు ఫారెస్టు బీట్ ఆఫీసర్ పురుషోత్తమరాజు, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు. గ్రీన్‌వారియర్ సభ్యులు ఫ్రాన్సిస్, జున్నుసాహెబ్ మాట్లాడుతూ అంతరించిపోతున్న జీవజాలాన్ని పరిరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతని అందులో భాగంగానే తమ సంస్థద్వారా పర్యాటక ప్రదేశంలో సీడ్‌బాల్స్‌ను వేశామని చెప్పారు. ఇలా చేయడం వలన పచ్చదనం పెంపొందించుకోవడమే కాకుండా అటవీ సంపదను వృద్ధి చేసుకోవచ్చని, జీవజాలాన్ని పరిరక్షించుకోవచ్చని అన్నారు.

దళారుల మాటలు నమ్మొద్దు : తహశీల్దార్

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

స్మార్ట్ రేషన్ కార్డుల జారీ విషయములో కొంతమంది... తాము మాచర్ల తహశీల్దారు కార్యాలయము నుంచి వచ్చామంటూ ప్రజల వద్ద నుంచి నగదు వసూలు చేస్తున్నారని ఆరోపణలొస్తున్నాయని, ఎవరూ మోసపోవద్దని తహశీల్ధార్ కిరణ్ కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ప్రజలు నేరుగా తహశీల్దారు లేదా సంబంధిత గ్రామ రెవెన్యు అధికారిని కలసి రేషన్ కార్డు, ఇంటి నివేశన స్థలం, రెవెన్యూ అంశాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు.

సాగర్‌కు పెరిగిన పర్యాటకులు

ప్రజాశక్తి - విజయపురిసౌత్

దసరా సెలవులు కావడంతో ప్రపంచ పర్యాటక కేంద్రమైన నాగార్జున కొండలో పర్యాటకుల సందడి నెలకొంది. స్థానిక లాంచీ స్టేషన్ నుంచి నాగార్జున కొండకు లాంచీలలో వెళ్లిన పర్యాటకులు కొండలోని మ్యూజియంలో ఉన్న బుద్దిని ప్రతిమలు, రాతి పనిముట్లు, మట్టి కుండలు, 9 అడుగుల బుద్ధుని పాలరాతి విగ్రహం, మహాస్తూపం, అశ్వమేధ శాల, స్నానాల గట్టు, బోధి వృక్షాన్ని సందర్శించారు. పచ్చని కొండల మధ్య ఉన్న అనుపు, యాంపి స్టేడియం, అశ్వమేధ యగ్నశాల, శ్రీ రంగనాథస్వామి దేవాలయం, తదనంతరం 70 అడుగుల ఎత్తునుండి జాలువారే ఎత్తిపోతల జలపాతాన్ని తిలకించారు. లాంచీల ద్వారా పర్యాటకు శాఖకు రూ.లక్ష ఆదాయం సమకూరినట్లు లాంచీ యూనిట్ అధికారులు తెలిపారు.

అరకొర జీతాలు.. నెలల తరబడి ఎదురుచూపులు

ఆర్థిక ఇబ్బందుల్లో పంచాయతీ కార్మికులు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

చాలీచాలని జీతాలు అవికూడా నెలల తరబడి రాకపోవడంతో పంచాయతీ పారిశుధ్య కార్మికులు కాలం వెళ్లదీస్తున్నారు. మండలంలో 23 గ్రామ పంచాయతీలుండగా పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు మొత్తం 120 మంది వరకు ఉంటారు. వీరిలో పారిశుధ్య కార్మికులకు రూ.9 వేలు, గ్రీన్ అంబాసిడర్లకు రూ.6 వేలు చొప్పున వేతనం ఇస్తున్నారు. వీటిని కూడా ప్రతినెలా ఇవ్వడం లేదు. రెండు మూడు నెలలు పెండింగ్ పెడుతున్నారు. పంచాయతీ కార్మికులందరికీ గుర్తింపు కార్డులు, కనీస వేతనం, పిఎఫ్ ఇవ్వాలని, ప్రతినెలా 5వ తేదీలోపు జీతాలివ్వాలని, మరణించిన కార్మిక కుటుంబాలకు మట్టి ఖర్చుల కోసం రూ.15 వేలు, గ్రీన్ అంబాసిడర్లకు రూ.10 వేల జీతం వంటివన్నీ జీవోలకే పరిమితమయ్యాయి. ఐదేళ్లలో నిత్యావసర వస్తువుల ధరలు, జీవన వ్యయం భారీగా పెరిగినా వీరి జీతాలు మాత్రం రూపాయి కూడా పెరగలేదు. ఇదే సమయంలో స్వచ్ఛభారత్ పేరుతో ప్రచారాలకే రూ.కోట్లు ఖర్చు చేస్తున్నారని, గ్రామాలను స్వచ్ఛంగా ఉంచే తమను మాత్రం విస్మరిస్తున్నారని కార్మికులు వాపోతున్నారు. రక్షణ పరికరాలు సైతం ఇవ్వడం లేదంటున్నారు. మరోవైపు కార్మికులకు జీతాలు చెల్లించడం పంచాయతీలకు ఆర్థిక భారంగా ఉందని, ప్రభుత్వమే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ స్థానిక ప్రజాప్రతినిధుల నుండి వస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించాలని, తమకు కనీస వేతనాలు అమలు చేయడంతోపాటు ప్రతినెలా 5వ తేదీలోపు ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు.

శంకరరావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించిన అనంతరం మాట్లాడుతున్న విజయ్‌కుమార్

చిన్నతనం నుండే ప్రజల పక్షాన పోరాడిన శంకరరావు

ప్రథమ వర్ధంతి సభలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి-చిలకలూరిపేట

చిన్ననాటి నుండే ప్రజల పక్షాన పోరాడడంతోపాటు ఈ ప్రాంతంలో అనేక ఉద్యమాను ముందుకు నడిపించిన నాయకుడు బొల్లు శంకరరావు అని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ అన్నారు. శంకరరావు ప్రథమ వర్ధంతి సభ బొప్పుడిలోని ఆయన నివాసం వద్ద సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. తొలుత శంకరరావు చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ ధనిక కుటుంబంలో జన్మించిన శంకరరావు నాటి సిపిఎం నాయకులైన పుచ్చలపల్లి సుందరయ్య, పోపూరి రామారావు ప్రభావంతో ప్రజాఉద్యమాల్లోకి వచ్చారన్నారు. డివైఎఫ్ఐ కార్యదర్శిగా, అధ్యక్షునిగా, సిపిఎం మండల కార్యదర్శిగా, జిల్లా కమిటీ సభ్యులుగా అనేక స్థాయిలో బాధ్యతలు నిర్వర్తించారని అన్నారు. జీవితం చివరి వరకూ పార్టీ ఉద్యమాలు, పోరాటాల్లో చురుగ్గా పాల్గొన్నారని, నిజాయితీ, నిబద్ధత కలిగిన ఆయన జీవితం ఆదర్శనీయమని అన్నారు. పలువురు నాయకులు మాట్లాడుతూ బొల్లు శంకరావుతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషిచేస్తామని ఉద్ఘాటించారు. సభలో శంకరరావు భార్య కోటేశ్వరమ్మ, కుమార్తెలు విజయ గౌతమి, నవీన భారతి, అల్లుళ్ళు, ఇతర కుటుంబీకులు, సిపిఎం సీనియర్ నాయకులు గద్దె చలమయ్య, పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఏపూరి గోపాలరావు, ఎ.లక్ష్మీశ్వరరెడ్డి, చిలకలూరిపేట పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, నాయకులు ఎన్.కాళిదాసు, జి.పద్మారావు, హరిపోతురాజు, యుటిఎఫ్ పల్నాడు జిల్లా అధ్యక్షులు కె.శ్రీనివాసరెడ్డి, కె.లక్ష్మణ్, టి.ప్రతాపరెడ్డి, ఎస్.బాబు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మైక్రో ఫైనాన్స్ సంస్థలతో మరింత ఆర్థిక ఇబ్బందుల్లోకి పేద కుటుంబాలు : ఐద్వా

ప్రజాశక్తి-సత్తెనపల్లి : మైక్రో ఫైనాన్స్ సంస్థల వల్ల పేదల కుటుంబాలు చింద్రమౌతున్నాయని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) పల్నాడు జిల్లా కార్యదర్శి జి.రజిని అన్నారు. మంగళవారం స్థానిక పుతుంబాక భవన్‌లో జరిగిన ఐద్వా సత్తెనపల్లి పట్టణ కమిటీ సమావేశంలో పట్టణ అధ్యక్షులు కె.సుధారాణి అధ్యక్షతన జరిగింది. రజిని మాట్లాడుతూ మైక్రో ఫైనాన్స్ సంస్థల వల్ల చాలా పేద కుటుంబాలు ఆర్థికంగా మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని, వీటి నుండి విముక్తి కోసం డ్వాక్రా సంఘాలకు వడ్డీ లేని రుణాలు మంజూరు చెయ్యాలని, పొదుపు నుండి అంతర్గత రుణాలు తీసుకునేలా అవకాశం కల్పించాలని కోరారు. అభయ హస్తం డబ్బులు తిరిగి ఇవ్వాలని, స్త్రీ నిధి పొదుపు నుండి వసూలు చేసిన డబ్బులను సభ్యులకు పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అనంతపురంలో జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభను జయప్రదం చేయాలని కోరుతూ తీర్మానాన్ని సమావేశంలో ఆమోదించారు. ఐద్వా పట్టణ కార్యదర్శి జి.ఉమశ్రీ మాట్లాడుతూ పనిగంటల పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని, విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను ఆపాలని, మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, మహిళల మీద జరిగే హింసను అరికట్టాలని, చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని తదితర అంశాలపై రాష్ట్ర మహాసభలో చర్చించి కార్యాచరణను రూపొందించనున్నట్లు చెప్పారు. నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని కేరళ ప్రభుత్వం వలే 14 రకాల నిత్యావసర వస్తువులను సన్నబియ్యం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మధ్యం వలన కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వైద్య, విద్యను ప్రవేటీకరను ఆపాలన్నారు. సమావేశంలో ఎం.జ్యోతి, కె.రమాదేవి, జె.స్పందన, లక్ష్మి, ఎం.రమాకుమారి పాల్గొన్నారు.

రోగనిరోధక శక్తిని పెంచే పుట్టగొడుగులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వానాకాలం వచ్చిందంటే గ్రామీణ ప్రాంతాల్లో ప్రకృతి పరంగా లభించే పుట్టగొడుగులు ఎక్కడికక్కడ కనిపిస్తాయి. ప్రతి ఏడాది ఆగస్టు నెల ప్రారంభం కాగానే తొలి దశ పుట్టగొడుగులు లభిస్తాయి. ఈ ఏడాది అధిక వర్షాల నేపథ్యంలో రెండవ దశ పుట్టగొడుగులు కూడా అక్కడక్కడా లభిస్తున్నాయి. గ్రామాలు, పట్టణాలు అనే తేడా లేకుండా విక్రయిస్తుండగా ధరలు కాస్తంత ఎక్కువగానే ఉన్నాయి. పుట్టగొడుగులు రుచితో పాటు ప్రోటీన్లు, బి, డి విటమిన్లు, ఖనిజాలతో పాటు ఫైబర్ కూడా అధిక శాతం ఉంటుంది. వర్షాకాలంలో వ్యాపించే సాధారణ, విష జ్వరాలు, ఇతర సీజనల్ వ్యాధులు సోకకుండా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని చెబుతుంటారు.

సామాన్యులకు దూరంగా ధరలు

అయితే కాలక్రమేణ వీటి లభ్యత తగ్గుతూ వస్తోంది. పుట్టలు, సారవంతమైన తేలికపాటి నల్లటి గుట్టల్లో ఉండే పుట్టగొడుగులు... ఉరుములు, మెరుపులకు మట్టి నుండి బయటకు వస్తాయి. పైకి కనిపించిన పుట్టగొడుగులతో పాటు ఒకట్రెండు అంగుళాల లోతు వరకు లభిస్థాయి. వీటిని సేకరించడంతోపాటు మరిన్ని కావాలనే ఉద్దేశంతో ఎక్కువ లోతుగా త్రవ్వడం వల్ల శిలింద్రాలు బయటకు రాకముందే దెబ్బతిని వందల సంఖ్యలో లభించాల్సిన పుట్టగొడుగులు 10 సంఖ్యకే పరిమితమవుతున్నాయి. వీటికి తోడు పంట పొలాల్లో అధికంగా రసాయనిక ఎరువుల వినియోగం వల్లకూడా భూమికి మేలు చేసే సూక్ష్మ జీవులు దెబ్బతిని భూమి సహజత్వాన్ని కోల్పోయి పుట్టలు, గుట్టల్లో శిలింద్రాలు అంతరించి పుట్టగొడుగులు తగ్గి పోతున్నాయి. కృత్రిమ పద్ధతితోనూ పండిస్తున్నా సహజంగా లభించే వాటితో పోలిస్తే రుచిలో, పోషక విలువల్లో చాలా వ్యత్యాసం ఉంటుందని అంటున్నారు. ఈ కారణాలన్నింటి రీత్యా పుట్టగొడుల ధర ప్రియమైంది. 6 పుట్టగొడుగులున్న చిన్న కట్ట రూ.150-200 వరకు ఉంటూ సామాన్యులు కొనలేకపోతున్నారు.

నరసరావుపేట పట్టణం మోర్ సెంటర్‌లో పుట్టగొడుగుల విక్రయం

ఆటో కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ డిమాండ్

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేసి, ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని, ఆల్ ఇండియా మోటార్స్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం ఎంటిఎంసి పరిధి, కుంచనపల్లిలోని ప్రాతూరు రోడ్డు, డిమార్ట్ వద్ద జరిగిన ఆటో కార్మికుల సమావేశం సిఐటియు మండల కార్యదర్శి పల్లె కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా నన్నపనేని శివాజీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించిందనీ, ఈ నేపద్యంలో ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని అన్నారు. వాహన మిత్ర పథకం కింద ఆటో డ్రైవర్లకు రూ.15000 రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందని అన్నారు. వాహన మిత్ర డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి డ్రైవర్‌కి వాహన మిత్ర రూ.25000 ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు లేక నిరుద్యోగులు అనేక మంది వ్యవసాయం లాభసాటి లేక, యువత ప్రైవేట్ ఫైనాన్సర్ల వద్ద అప్పు చేసి మరియు బ్యాంకుల వద్ద లోను ద్వారా ఆటోలు కొనుగోలు చేసి, ప్రతినెల ఫైనాన్స్ కిస్తీలు చెల్లిస్తూ పిల్లల్ని చదివించు కుంటూ, కుటుంబం పోషించుకుంటూ ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో సుమారు పది లక్షల మంది ఆటో డ్రైవర్లు స్వయం ఉపాధి పొందుతున్నారనీ, ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం వల్ల ఆటో కార్మికులకు బాడుగలు తగ్గుతాయి, కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఆటో కార్మికులకు ఇచ్చిన హామీ అమలు చేయాలనీ సిఐటియు డిమాండ్ చేస్తుందన్నారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద రూ.25000 ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ పై విధించిన దిగుమతి ఎగుమతి సుంకాలు వ్యాట్ ఈ చలనాలు 2019లో గత ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నెంబర్ 21 వల్ల అన్ని రకాల ఫీజులు పెనాల్టీలు, ఇన్సూరెన్స్ ప్రీమియం పెంచారని దీనివలన ఆటో కార్మికులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఆన్నారు. ఎన్నికల ముందు కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలని వాహన కొనుగోలు కి బ్యాంకుల ద్వారా నాలుగు లక్షల రూపాయలు సబ్సిడీ తో కూడిన వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలని పట్టణ, మండల కేంద్రాలలో ఆటోలకు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని అన్నారు. ఓలా, ఓబర్, రాపిడ్ కంపెనీలు నడుపుతున్న యాప్ రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే యాప్ నిర్వహించాలి వాహన ఫిట్నెస్ ఏ టి ఎస్ ఆటోమేటిక్ ట్రాకులు ప్రైవేటు వారికి ఇవ్వడం రద్దు చేయాలని వాహన ఫిట్నెస్ ప్రభుత్వమే నిర్వహించాలని ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని జీవో నెంబర్ 21 రద్దు చేయాలని ఆటో డ్రైవర్లకు గూడ్స్ ఆటో డ్రైవర్లకు డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి డ్రైవర్ కు వాహన మిత్ర అమలు చేయాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన న్యాయ సంహిత డ్రైవర్లకు భారీ పెనాల్టీలు జైలు శిక్షలు బి.ఎన్.ఎస్106(1)%ు%2 సెక్షన్లు రద్దు చేయాలని, ఆటోలకు పట్టణ, మండల కేంద్రాలలో పార్కింగ్ స్థలాలు కేటాయించాలని అన్నారు. అనంతరం నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఆటో డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులుగా ఈ శేఖర్ బాబు, ఉపాధ్యక్షులుగా బి శివ, కార్యదర్శిగా టి ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా జోషి కోశాధికారిగా మధుబాబు లను కమిటీ ఎన్నుకుంది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి కాజా వెంకటేశ్వరరావు, ఆటో డ్రైవర్లు సుశీలరావు, దాసు, కోటి బాబు, బాలు, మరియ బాబు, జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

ఆటో కార్మికులతో మాట్లాడుతున్న నన్నప్రేని శివాజీ తదితరులు

బంగారం పనిచేసే కార్మికుల్ని ఆదుకోవాలి

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్

బంగారం పని చేసే కార్మికులను ఆదుకోవాలని, వృద్ధాప్య, వితంతు పెన్షన్లు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం గుంటూరు జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు డిమాండ్ చేశారు. గురువారం ఆత్మకూరులోని నిమ్మగడ్డ రామ్మోహన్ రావు విజ్ఞాన కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం విస్తృత సమావేశం పి .నాగలక్ష్మి అధ్యక్షతన జరిగినది. సమావేశంలో ఈమని అప్పారావు మాట్లాడుతూ బంగారం ధరలు విపరీతంగా పెరగటం వల్ల అలాగే పెద్దపెద్ద షాపింగ్ మాల్స్ రావడం వల్ల బంగారం పని చేసే కార్మికులకు పని లేకుండా పోయిందని దీంతో వందలాదిమంది పని లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని, అప్పుల పాలవుతూ ప్రైవేటు వడ్డీల బారిన పడుతున్నారని తెలిపారు. గతంలో చేనేత పనులు లేక బంగారు పనుల్లోకి వచ్చి పనులు చేసుకుంటున్నారని ఇప్పుడు ఆ పనులు కూడా కోల్పోయారని అందువల్ల ప్రభుత్వం బంగారు పనిచేసే కార్మికులను గుర్తించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే వ్యవసాయ కార్మికులకు ప్రభుత్వ నిర్ణయించిన కనీస వేతనాలు ఎక్కడ అమలు జరగడంలేదని రోజుకి రూ.300 నుండి రూ.400 మాత్రమే వేతనం వస్తుందని ఈ వేతనాలతోటి వ్యవసాయ కూలీలు ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. ఇప్పటికైనా లేబర్ డిపార్ట్మెంట్ ద్వారా కనీస వేతనాలు గురించి గ్రామాల్లో అవగాహన కల్పించాలని కోరారు. అలాగే మంగళగిరి తాడేపల్లి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇళ్లులేని పేదలకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వ భూములలోను, చెరువు పోరంబోకు భూములోను ఫారెస్ట్ భూములలోను నివాసముంటున్న పేదలకు ఆగస్టు 15 లోపు పట్టాలి ఇస్తామని వాగ్దానం చేసిన అధికారులు ఇంతవరకు అమలు చేయలేదని ఇప్పటికైనా మంత్రి లోకేష ఎన్నికల ముందు ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. లేనిచో ఇళ్ల స్థలాల కోసం ఇళ్ల పట్టాల కోసం పేద ప్రజలందరినీ సమీకరించి ఆందోళన చేపడతామని తెలిపారు. సమావేశంలో సిఐటియు మంగళగిరి రూరల్ మండల కార్యదర్శి వుద్దంటి దుర్గారావు, వ్యవసాయ కార్మిక సంఘం మంగళగిరి మండల అధ్యక్షులు జి. అజయ్ కుమార్, చేనేత కార్మిక సంఘం నాయకులు చిట్టేల సీతారామాంజనేయులు ప్రసంగించారు. అనంతరం కొండేటి ఏసుమని అధ్యక్షులు గాను గొట్టిముక్కల లీలావతి కార్యదర్శి గాను జి నాగలక్ష్మి ఉపాధ్యక్షులుగా ఏ తనూజ సహాయ కార్యదర్శిగా మరో ఐదుగురు తోటి నూతన కమిటీని ఏర్పాటు చేశారు.

మాట్లాడుతున్న ఈమని అప్పారావు

వరద ప్రాంతంలో పర్యటించిన వివిధ ప్రజా సంఘాల నాయకులు

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

ప్రజాశక్తి - దుగ్గిరాల

వరద ముంపునకు గురైన పొలల రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈ మనీ అప్పారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలో వరద ముంపునకు గురైన పెద్ద కొండూరు తదితర ప్రాంతాల్లో మంగళవారం వివిధ ప్రజా సంఘాల నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మినప పొలం పూర్తిగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. పసుపు విత్తనం ఎకరాకు రూ.40,000 పెట్టుబడి పెట్టి కొనుగోలు చేశారని ముంపునకు గురైన ప్రాంతంలో దుంప కుళ్ళిపోయే ప్రమాదం ఉన్నదని పసుపు రైతులకు రూ.50,000, మినప రైతులకు రూ.పదివేలు నష్టపరిహారం చెల్లచాలన్నారు. కౌలు రైతులు కౌలుతోపాటు పెట్టుబడి కూడా నష్టపోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. వర్షాల దెబ్బకు ఖరీఫ్ ప్రారంభంలోనే నష్టపోయిన రైతన్నలు ప్రస్తుతం వరదల వల్ల మళ్ళీ నష్టపోయే పరిస్థితి ఏర్పడినది అన్నారు. ప్రభుత్వం వెంటనే సర్వే చేయించి నష్టపరిహారం చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి జెట్టి బాలరాజు, రైతు సంఘం మండల కార్యదర్శి వై బ్రహ్మేశ్వర రావు కౌలు రైతు సంఘం మండల అధ్యక్షుడు బి అమ్మిరెడ్డి, కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మన్నవ నాగమల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

హామీల వైఫల్యానికి శిలాఫలకమే సాక్షి

ప్రజాశక్తి- తాడేపల్లి

మంత్రి నారా లోకేష్ గారు.. నేను గుర్తున్నానా.. అదేనండి గత సార్వత్రిక ఎన్నికల కు ముందు మీరు పాదయాత్ర చేస్తూ, మంగళగిరి నియోజక వర్గంలోని, తాడేపల్లి పట్టణం సీతానగరంలో వేసిన శిలాఫలకాన్ని.. పాదయాత్ర ద్వారా ప్రజలందరి సమస్యలను పరిష్కరిస్తానని మీరు హామీ ఇచ్చారు.. అందులో భాగంగానే మంగళగిరి నియోజకవర్గంలోని కొండ పోరంబోకు, రైల్వే, ఇరిగేషన్, వాగు, అటవీ తదితర ప్రభుత్వ భూముల్లో ఏళ్ల తరబడి ఇల్లు వేసుకుని నివాసం ఉంటున్న పేదలకు రెగ్యులైజేషన్ చేసి పట్టాలిస్తామని హామీ ఇస్తూ, నన్ను ఇక్కడ ప్రతిష్టించారు. మీరు అధికారంలోకి వచ్చి 16 మాసాలు ఇప్పటికే గడిచిపోయింది. మీరు ఇచ్చిన వాగ్దానం ప్రకారం ఇప్పటికీ ఇళ్ల స్థలాలు రెగలైజేషన్ జరగలేదు. నియోజకవర్గంలో సుమారు 22 వేల మంది ఇళ్ల స్థలాల రెగనైజేషన్ కోసం, పట్టాల కోసం ఎదురుచూస్తున్నారు. మరో 6000 మంది ఇళ్ల స్థలాల కోసం కళ్ళల్లో ఒత్తులు వేసుకొని వస్తాయని ఆశతో ఎదురుచూస్తున్నారు. ఇప్పటికీ 3 వేల మందికి మాత్రమే ఇంటి పట్టాలు మంజూరు చేశారు. మరో రెండు, మూడు విడతలగా పట్టాలు పంపిణీ చేస్తామని చెబుతున్నారు. కానీ ఇంతవరకు కార్యరూపం దాల్చలేదు. ఎమ్మెల్యేగా గెలుపొందిన మీరు మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. అది కూడా ముఖ్యమంత్రి తర్వాత స్థాయిలో మీరు ఉన్నారు. ఇచ్చిన ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు హామీ నేటికీ నెరవేరలేదు. మీరు వేసిన శిలాఫలకం అయిన నేను ప్రతిరోజు వచ్చి పోయేవరకు కనిపిస్తూనే ఉన్నాను. ఇది చూసి, చదివిన ప్రతి ఒక్కరు ఇళ్ల స్థలాల హామీ ఎప్పుడు నెరవేరుస్తారని అడుగుతూనే ఉన్నారు. వారు అడగకుండా ఉండాలంటే, మీరు వెంటనే ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వ స్థలాల్లో నివసిస్తున్న పేదలందరికీ, ఇళ్ల స్థలాలు రెగ్యులైజేషన్ పట్టా లిస్తారని ఆశిస్తున్నాను.

ప్రేక్షకులను ఉర్రూతలూగిస్తున్న పౌరాణిక పద్య నాటకాలు

దశాబ్ధాల నాటి రంగస్థలం వైభవాన్ని గుర్తు చేస్తున్న నాటకోత్సవాలు

మోహిని బ్రహ్మాసుర' పద్య నాటకంలో దశ్యం

ప్రజాశక్తి తెనాలి

ఏళ్ల క్రితం గ్రామాలలో ప్రేక్షకుల వన్స్‌మోర్‌తో జేజేలు అందుకున్న పద్య నాటకాలకు ఎప్పటికీ ఆదరణ తగ్గదని ప్రేక్షకులు నిరూపిస్తున్నారు. పట్టణానికి చెందిన కళల కాణాచి, ఆర్ ఎస్ ఆర్ గ్రీన్ వే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో వీణ అవార్డ్స్ నాటక, నాటిక ప్రదర్శనలు మంగళవారం నాలుగో రోజుకు చేరాయి. స్థానిక కొత్తపేట రామకృష్ణ కవి కళాక్షేత్రంలో నిర్వహిస్తున్న నాటకోత్సవాలలో భాగంగా ప్రదర్శిస్తున్న పౌరాణిక పద్య నాటకాలు దశాబ్దాల నాటి రంగస్థలం వైభవాన్ని గుర్తు చేస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో నాటకాలకు, అందులోనూ పద్య నాటకాలకు వన్నెతెరగని ఆదరణ ఉండేది. నాటక ప్రదర్శనలకు దాదాపు గంటల ముందు ప్రేక్షకులు వేచి ఉండటం వంటి దశ్యాలు కనిపించేవి. ప్రస్తుతం అదే తరహాలో వీణ అవార్డ్స్ నాటకోత్సవాలలో పౌరాణిక పద్య నాటక ప్రదర్శనలు కొనసాగు తున్నాయి. ఈ నాటకాలలో ముఖ్యంగా నటీనటులు పద్యాలను ఆలపించడం, దానికి తగిన రీతిలో వాయిద్య సహకారంలో ప్రధమంగా ఉండే హార్మోనియం శబ్దం, రంగాలంకరణ, నటీనటుల హావ భావాలు, వేషధారణ ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేస్తున్నాయి. ఏపీతోపాటు తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఆహ్వాన నాటకోత్సవంలో కళాకారులు పాల్గొనడం విశేషంగా చెప్పవచ్చు. నాటక ఉత్సవాలలో భాగంగా విజయనగరానికి చెందిన అక్కినేని సాంస్కృతిక సమాజం బృందం 'మోహిని బ్రహ్మాసుర' పౌరాణిక పద్య నాటకాన్ని ప్రదర్శించారు. మద్దెల పంచనాదం రచనకు గవర సత్యబాబు దర్శకత్వం వహించారు. మోహిని పాత్రధారిణి కెవి పద్మావతి నటన ప్రేక్షకులను మెప్పించింది. అలాగే కర్నూలు కి చెందిన టిజివి కళాక్షేత్రం బందం 'జగదేక సుందరి సామా' నాటకాన్ని ప్రదర్శించారు. పల్లేటి లక్ష్మీ కులశేఖర్ రచనకు పత్తి ఓబులయ్య పద్య రచన, దర్శకత్వం బాధ్యతలు వహించారు.



'జగదేక సుందరి సామా' నాటకంలో ఓ సన్నివేశం

సాంఘిక నాటక ప్రదర్శనల్లో..

సాంఘిక నాటకం ప్రదర్శనలలో భాగంగా ఎడ్లపాడు మానవత వారి 'అంతా మన మంచికే ..కానీ' నాటకాన్ని ప్రదర్శించారు. నాటకానికి రచన దర్శకత్వ బాధ్యతలను జరుగును రామారావు వహించారు. నాటకంలో మధ్యతరగతి కుటుంబంలో ప్రేమ, ఆప్యాయత ఉన్నప్పటికీ కుటుంబ ఆర్థిక పరిస్థితుల దష్ట్యా ఆదుకొవాల్సిన సమయంలో వెనుకంజ వేయటం, బంధుత్వాలు అనుబంధాలకు అడ్డంకిగా నిలిచే పరిస్థితి కి అద్దం పట్టింది. నాటిక విభాగంలో విజయవాడకు చెందిన అభ్యుదయ ఆర్ట్స్ బందం'క్రతువు'నాటికను ప్రదర్శించారు. కే వి వి సత్యనారాయణ రచనకు వేంపాటి రమేష్ దర్శకత్వం వహించారు. ప్రదర్శనలను కళల కాణాచి సంస్థ అధ్యక్షులు బుర్రా సాయి మాధవ్, చెరుకుపల్లి సింగారావు పర్యవేక్షించారు. నటీనటులకం ప్రదర్శనా పారితోషికాలు అందించారు.

పెండింగ్ వేతనాలతో బతుకులు దుర్భరం

చాలీచాలని వేతనాలతో పంచాయతీ పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నా పంచాయతీ పారిశుధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్ల జీవితాల్లో మార్పు రాలేదు. జీతాలు పెరగటం లేదు. దీంతో దుర్భరమైన జీవితాలను అనుభవిస్తున్నారు..ప్రాణాలను ఫణంగా పెట్టి ప్రజారోగ్యం, పర్యావరణాన్ని పరిరక్షిస్తూ విధులు నిర్వహిస్తున్న కార్మికుల బాగోగుల గురించి ప్రభుత్వం పట్టించుకోవటం లేదు. మండల వ్యాప్తంగా 23 గ్రామపంచాయతీలున్నాయి. ఈ గ్రామ పంచాయతీల్లో శాశ్వత పారిశుధ్య కార్మికులు నుండి గ్రీన్ అంబాసిడర్లు మొత్తం 80 నుంచి 100 మంది దాకా పని చేస్తున్నారు. శాశ్వత కార్మికులకు రూ.7 నుండి 9 వేల వరకు వేతనాలు చెల్లిస్తున్నారు. వీరికి 4 నెలల వేతనాలు పెండింగ్ ఉన్నాయి. గ్రీన్ అంబాసిడర్లకు రూ.6 వేలుగా ఇస్తున్నారు. వీరికి ఒకొక్క గ్రామ పంచాయతీలో ఒకొక్క రకంగా వేతనాలు పెండింగ్‌లో ఉన్నాయి. కొన్ని గ్రామ పంచాయతీలో 6 నెలలుగా వేతనాలు పెండింగ్ ఉన్నాయి. పంచాయతీ కార్మికులు పోరాడి సాధించు కున్న జీఓలు దశాబ్దాల తరబడి అమలు కావడం లేదని వాపోతున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 1999లో సాధించుకున్న జి.ఓ 61లో పంచాయతీ కార్మికులందరికీ గుర్తింపు కార్డులు, కనీస వేతనాలు, ఈపిఎఫ్‌తోపాటు పిఎఫ్‌టెండర్ల ద్వారా పనులను చేయించాలని వుంది. ఇందులో టెండర్లు తప్ప మిగతా ఏ ఒక్కటి అమలు కావటం లేదు. 2015 ఫిబ్రవరి 8న జారీ చేసిన జిఓ నెం. 132 ప్రకారం గుర్తింపు కార్డు, కనీస వేతనం, పిఎఫ్ ప్రతి నెలా 5వ తేదీ లోపు జీతాల చెల్లింపు, దహన సంస్కారాలకు రూ.15 వేలు ఇవ్వాలి. పార్ట్‌టైమర్ విధులు నిర్వహించే వారికి సంబంధించి జి.ఓ.నం. 142 ప్రకారం గ్రీన్ అంబాసిడర్లకు 2020 జనవరి నుండి నెలకు రూ.10 వేలు జీతం ఇవ్వాలి కానీ అమలుకి నోచుకోలేదు. పంచాయతీ రాజ్ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, కమిషనర్, అన్ని జిల్లాల కలెక్టరు, డిపిఓలను బాధ్యులుగా చేస్తూ హైకోర్టు తీర్పులో స్పష్టంగా పేర్కొన్నప్పటికి నేటికీ అమలు చేయలేదు. గ్రామ పంచాయితీ కార్మికులు నిర్వహించే విధులనే మున్సిపల్ కార్మికులు నిర్వహిస్తున్నారు. అందులో డ్రైవర్లుకు మాత్రం రూ.24.500లు చెల్లిస్తున్నారు. ప్రచారాలకు రూ. కోట్ల ప్రజాధనాన్ని పాలకులు ఖర్చు చేస్తున్నారే తప్ప తమను పట్టించుకున్న పాపాన పోలేదని వాపోతున్నారు. పస్తుతం పెరిగిన ధరలతో ఒక వైపు కుటుంబాలు గడవక, సక్రమంగా జీతాలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, నాయకులు కనికరించి తమ సమస్య పట్ల సానుకూలంగా స్పందించి తమకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

ఆయుధ పూజ చేసిన ఎన్‌సిసి అధికారులు

ఎన్‌సిసి కళాశాలలో ఆయుధపూజ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట ఇంజనీరింగ్ కళాశాల ఎన్‌సిసి విభాగం ఆధ్వర్యంలో మంగళవారం దుర్గాష్టమి సందర్భంగా ఆయుధ పూజ కార్యక్రమం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లు తెలిపారు. కళాశాల చైర్మన్ మిట్టపల్లి వెంకట కోటేశ్వరరావు మాట్లాడుతూ ఆయుధ పూజ తెలుగు వారి సంస్కృతి సాంప్రదాయంలో ఉన్న గొప్ప ఆచారమన్నారు. జీవన ప్రయాణంలో పరికరాలు, ఆయుధాలు, సాధనాలన్నీ ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని తెలిపారు. వాటిని పూజించడం ద్వారా కృతజ్ఞతా భావాన్ని తెలియజేయడంతో పాటు, భవిష్యత్తులో వాటి వినియోగం మనకు విజయాన్ని, శ్రేయస్సును ప్రతి ఒక్కరికి అందించాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సునీల్, డీన్ డాక్టర్ హరి ప్రసాద్, ఎన్‌సిసి అధికారి లెఫ్టినెంట్ మేడికొండ రాజేష్ బాబు, అధిక సంఖ్యలో క్యాడెట్లు పాల్గొన్నారు.

టైలరింగ్ విధానాన్ని పరిశీలిస్తున్న విద్యార్థినిలు

విద్యార్థులకు ఇంటర్న్‌షిప్

ప్రజాశక్తి-ఈపూరు

వృత్తి విద్యా కోర్సులలో నైపుణ్యాలు సాధించడం ద్వారా భవిష్యత్తులో వివిధ రంగాలలో రాణించగలుగుతారని ఏపీ మోడల్ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు పుల్లా పద్మజ అన్నారు. పాఠశాలలోని పదో తరగతి, ఇంటర్ ద్వితీయ సంవత్స రం చదువుతున్న విద్యార్థులకు అపారల్, ఎలక్ట్రానిక్స్ విభాగాలలో వృత్తి విద్య కోర్సులలో శిక్షణ ఇస్తున్నా మన్నారు. ఇంటర్న్‌షిప్‌లో భాగంగా వృత్తి విద్య శిక్షకులు ఎం కోటేశ్వర రావు, వి.శివకుమార్ విద్యార్థులకు మండల కేంద్రం ఈపూరులో ఉన్న టైలరింగ్, ఎంబ్రాయిడింగ్, మొబైల్ రిపేర్, ఫ్యాన్, మిక్సీ, టీవీ, ఫ్రిజ్ రిపేరు షాపుల వద్దకు విద్యార్థులను తీసుకువెళ్లి ప్రత్యక్ష అనుభవం పొందేలా టెక్నీషియన్స్‌చే ఆయా రంగాలపై అవగాహన కల్పించారు.

పట్టణ మాస్టర్ ప్లాన్ పారదర్శకంగా ఉండాలి

న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

పల్నాడు జిల్లా సత్తెనపల్లి పురపాలక సంఘం రాబోయే 25 ఏళ్ల భవిష్యత్తు అవసరాలు దష్టిలో ఉంచుకుని తయారు చేస్తున్న మాస్టర్ ప్లాన్ను అధికారులు పారదర్శ కంగా తయారు చేయాలని లోక్ జనశక్తి పార్టీ(రామ్‌విలాస్) పల్నాడు జిల్లా అధ్యక్షులు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం సాయంత్రం పల్నాడు జిల్లా సత్తెనపల్లి పార్టీ జిల్లా కార్యాలయంలో ఆయన పాత్రికేయులతో మాట్లాడారు. మాస్టర్ ప్లాన్ అంటే ప్రభుత్వం దీర్ఘకాలిక ప్రణాళికని ఇందులో నివాస ప్రాం తాలు, వ్యాపార వాణిజ్య, పారిశ్రామిక, వ్యవసాయ, మౌలిక సదుపాయాలు, పర్యావరణం ఏయే ప్రాంతాలు, సర్వే నెంబర్లలో ఏర్పాటు చేయాలో ప్రణాళిక బద్ధం గా తయారు చేయటమని పేర్కొన్నారు. సత్తెనపల్లి భౌగోళిక, నైసర్గిక స్వరూపాన్ని బట్టి వివిధ రంగాలు ఏయే ప్రాంతాల్లో ఉండాలో ప్రజాభిప్రాయం ప్రకారంగా తయారు చేయాలని ఆయన సూచించారు.

ఉద్యోగ విరమణ పొందిన పోలీసు సిబ్బందికి సన్మానం

ఉద్యోగ విరమణ పొందిన సిబ్బందిని సత్కరించిన ఎస్పీ

ప్రజాశక్తి - నరసరావుపేట

మీరు భావితరాలకు ఆదర్శం – మీ సేవలు భవిష్యత్తు తరాలకు స్ఫూర్తిదాయకం.” అనే సంకల్పంతో పల్నాడు జిల్లా పోలీస్ శాఖలో దీర్ఘకాలం పాటు సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన పోలీసు సిబ్బందిని మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం కాన్ఫరెన్స్‌హాల్‌లో ఘనంగా సత్కరించారు. పల్నాడు ఎస్పీ బి.కృష్ణారావు పూలమాలలు, దుశ్శాలువాలతో సత్కరించి ఉద్యోగ విరమణ పొందిన అధికారుల సేవలను ప్రశంసించారు. నిబద్ధతతో విధులు నిర్వహించి ఉద్యోగ విరమణ పొందుతున్న వారి సేవల వెనుక కుటుంబ సభ్యుల త్యాగం, సహకారం ఎంతో ఉందని అభినందించారు. “మీరు అందించిన సేవలు భావితరాలకు ఆదర్శంగా నిలవాలని, దేవుడు మీకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని, మీ కుటుంబ సభ్యులతో శేష జీవితం సుఖసంతోషాలతో గడపాలని కోరుకుంటున్నాను” అని ఎస్పీ ఆకాంక్షించారు. కార్యక్రమంలో పల్నాడు జిల్లా అదనపు ఎస్పీ జె.వి. సంతోష్, ఏఆర్ అదనపు ఎస్పీ వి.సత్తి రాజు, ఏ ఆర్ డీఎస్పీ మహాత్మా గాంధీ రెడ్డి, వెల్ఫేర్ ఆర్ఐ ఎల్. గోపీనాథ్, ఆర్.ఐ ఎస్.కృష్ణ , ఏఎన్ఎస్ ఆర్ఐ యువరాజ్, పల్నాడు జిల్లా పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు టి.మాణిక్యాలరావు, పోలీసులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు వినతి పత్రం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

వైసిపి హయాంలో జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చిన ప్రభుత్వ మెడికల్ కళాశాలలను అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురావాల్సి ఉండగా అందుకు విరుద్ధంగా కూటమి ప్రభుత్వం ప్రయివేటికరించేందుకు కుట్రలు పన్నడం తగదని మాజీ ఎమ్మెల్యేలు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస రెడ్డి, బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మంగళవారం నరసరావుపేట పట్టణం గడియార స్తంభం సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం ప్రభుత్వ హాస్పిటళ్లను టిడిపి కూటమి నిర్లక్ష్యం చేయడంతో మరమ్మత్తులకు గురవుతున్నాయన్నారు. రూ 8500 కోట్ల నిధులతో నిర్మించిన 17 మెడికల్ కళాశాలలలో 5 కళాశాలలు ప్రారంభమయ్యాయన్నారు. రాష్ట్రంలో ఎంతో మంది పేదలు తమ పిల్లలను డాక్టర్లుగా చేయాలన్న ఆశలు అడియాసలయ్యా యన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ఏర్పాటు అయితే రూ 30 లక్షల నుండి 40 లక్షల లోపే వైద్య విద్య అందు బాటులోకి వస్తుందన్నారు. తద్వారా పేదలకు సైతం వైద్య విద్య అందు బాటులో ఉంటుం దన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేట్‌పరం చేస్తుంటే ఎందుకు మాట్లాడ రని ప్రశ్నించారు. విను కొండ మాజీ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు మాట్లాడుతూ కూటమి అధికారంలోకి రాగానే హెల్త్ సెంటర్లలో, హాస్పిటల్స్‌లో మందులు కూడా అమ్ముకుంటున్నారని విమర్శించారు. వైసిపి ఎస్‌సి సెల్ నల్గొండ జిల్లా అధ్యక్షులు సి. చంద్రశేఖరరావు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు వినతిపత్రం ఇస్తున్న వైసిపి నాయకులు

మాట్లాడుతున్న డాక్టర్ కె.జగన్మోహన్ రెడ్డి

2న ఉచిత మెగా వైద్య శిబిరం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఈనెల 2వ తేదీన నరసరావుపేట పట్టణం గుంటూరు రోడ్డులోని కొండవీడు ఇఎన్‌టి హాస్పిటల్లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు కొండవీడు ఇఎన్‌టి హాస్పిటల్ అధినేత డాక్టర్ కంజుల జగన్మోహన్ రెడ్డి తెలిపారు. మంగళవారం హాస్పిటల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డాక్టర్ జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ 25 ఏళ్ల నుండి ప్రతి ఏడాది క్రమం తప్పకుండా రిపబ్లిక్ డే, స్వాతంత్రదినోత్సవం, గాంధీ జయంతి వంటి జాతీయ పర్వదినాలలో ఉచిత మెగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. చెవి, ముక్కు, గొంతు వ్యాధులతో బాధపడుతున్న పేదలకు ఉచిత సేవలు అందిస్తున్నామని ప్రస్తుతం 78వ వైద్య శిబిరం నిర్వహిస్తు న్నామన్నారు. వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తామన్నారు. అవసరమైన వారికి ఆపరేషన్ కూడా ఉచితంగా నిర్వహించడంతో పాటు 30 శాతం రాయితీపై వినికిడి మిషన్లు పంపిణీ చేస్తామని చెప్పారు. భారత స్వాతంత్ర ఉద్యమంలో జాతిపిత మహాత్మ గాంధీ పాత్ర గురించి నేటి తరం తెలుసుకోవాలని ప్రతి ఒక్కరూ సామాజిక స్పృహ, సేవాభావం కలిగి ఉండాలన్నారు. ఉచిత వైద్య శిబిరాన్ని పల్నాడు, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

గ్రావెల్ రోడ్డుకి శంకుస్థాపన చేస్తున్న సాంబశివరావు

రూ.20లక్షలతో గ్రావెల్ రోడ్లకు శంకుస్థాపన

ప్రజాశక్తి - రాజుపాలెం

మండల కేంద్రంలోలోని పంట పొలాలకి వెళ్లే రహదారులకు మహర్దశ పట్టనుంది. కొన్నేళ్లుగా ఎటువంటి మరమ్మత్తుకు నోచుకోకపోవడంతో రహదారులు పూర్తిగా గుంతలమయమయ్యాయి. అయితే మంగళవారం జిల్లా పరిషత్ నిధులతో మండల కేంద్రంలోని రెండు పంట పొలాలకి వెళ్లే రహదారులకు రూ.20 లక్షల వ్యయంతో నూతన గ్రావెల్ రోడ్లకి టీడీపీ సీనియర్ నేత పులిబండ్ల సాంబశివరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు కన్నా లక్ష్మీనారాయణ చొరవతో నూతన గ్రావెల్ రోడ్లకి శంకుస్థాపన చేశామని చెప్పారు. కార్యక్రమంలో జెట్టి కోటేశ్వరరావు,పెద్దింటి శ్రీనివాస రావు, వాసా వెంకటేశ్వర్లు, చొక్కా శ్రీనివాసరావు, లేబాకుల బ్రహ్మయ్య, చొక్కా రాంబాబు,యమర్తి వెంకట్రావు, చొక్కా బుల్లెబ్బాయి, గుడిమెట్ల సాంబయ్య, జలపాటి సోమయ్య, కూటమి నేతలు, రైతులు పాల్గొన్నారు.

వైద్య శిబిరంలో మాట్లాడుతున్న బ్రహ్మయ్య

వైద్య శిబిరాలు మహిళలకు ప్రయోజనకరం

ప్రజాశక్తి పెదకూరపాడు

వైద్య శిబిరాలు మహిళలకు ప్రయోజనకరమని పెదకూరపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య తెలిపారు. మంగళవారం పెదకూర పాడు పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ గుడిపూడి రాజు అధ్యక్షతన స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ జరిగింది. అందులో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. రోగులకు అవసరమైన మందులు పంపిణీ చేశారు. కార్య క్రమంలో పల్నాడు జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి అర్తి మళ్ళ రమేష్, మాజీ మండల అధ్యక్షులు బెల్లంకొండ రామగోపాల్ రావు, డిస్ట్రిబ్యూటర్ కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి షేక్ ముంతాజ్, టిడిపి పార్టీ సీనియర్ నాయకులు మద్దినేని వెంకట సత్యనారాయణ, గ్రామ ఉప సర్పంచ్ జాగర్లమూడి రఘు, కంచర్ల సుధాకర్, గోగులపాటి శ్రీను, గుడిపూడి బాబురావు, ఎన్. రమేష్, జి.వెంకటేశ్వర్లు, రాంబాబు, హెల్త్ సిబ్బంది పాల్గొన్నారు.

క్యూ ఆర్ కోడ్ ను అవిష్కరిస్తున్న వైసిపి నాయకులు

తుళ్లూరులో ‘డిజిటల్ బుక్’ ఆవిష్కరణ

ప్రజాశక్తి - తుళ్లూరు

మండల కేంద్రమైన తుళ్లూరులోని సినిమా హాల్ సెంటర్‌లో ఉన్న వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద మంగళవారం వైసిపి నాయకులు డిజిటల్ బుక్ యాప్ క్యూ ఆర్ కోడ్‌ను ఆవిష్కరించారు. కార్యకర్తల్లోమనోధైర్యం నింపేందుకు వైసిపి అధ్యక్షులు, మాజీ సిఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డిజిటల్ బుక్ స్కానర్ లను అందుబాటులోకి తెచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మైనేని నాగ మల్లేశ్వరరావు, నాయుడు నాగేశ్వరరావు, కొప్పుల శేషగిరిరావు, కాకర్ల నాగేశ్వరరావు, నేలపాటి నాగేంద్రం,కె అనిల్, కంతేటి జాన్ పాల్ పాల్గొన్నారు.

చెక్కులు పంపిణీ చేస్తున్నఎమ్మెల్యే నరేంద్రకుమార్

సిఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - చేబ్రోలు

ముఖ్యమంత్రి సహాయానిధి చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే నరేంద్రకుమార్ మంగళవారం పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధ పడుతూ చికిత్స చేయించుకోవడానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన 17 చెక్కులను రూ.1,114,729 మొత్తాన్ని మంగళవారం పొన్నూరు శాసనసభ్యులు సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ పంపిణీ చేశారు. లబ్ధిదారులు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యే నరేంద్ర కుమార్‌ని అడిగితే వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సాయం అందజేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని

కూటమి ప్రభుత్వం ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటుందని పొన్నూరు నియోజక వర్గ శాసన సభ్యులు దూళిపాళ్ల నరేంద్రకుమార్ మంగళవారం తెలియ జేశారు.పెదకాకాని మండల పరిధిలో ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొంది ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పలువురికి ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా. చెక్కులను పంపిణీ చేస్తున్నామన్నారు.కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ మండల అధ్యక్షుడు వలివేటి మురళీ కృష్ణ, రుషి బాబు, శ్రీనివాసరావు, ఆత్మకూరి వెంకటేశ్వరరావు, కోడూరి కనకరాజు కూటమి పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన సుబ్రమణ్యం

అన్నదాన కార్యక్రమానికి వితరణ

ప్రజాశక్తి - చేబ్రోలు

దుర్గమ్మ తల్లి మూల నక్షత్రం సరస్వతి అవతారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేబ్రోలులో ఘనంగా జరిగాయి. వేడుకలలో భాగంగా గ్రామ ప్రజలు, యువత ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమానికి వింధ్యశ్రీ ఇన్ఫ్రాస్ట్రక్చర్ అధినేత గట్టుపల్లి సుబ్రహ్మణ్యం రూ.30 వేలు విరాళంగా అందజేశారు. పాత రెడ్డిపాలెంలో అమ్మవారి మూల నక్షత్రం సరస్వతి అవతారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేడుకలలో ఆయన పాల్గొని పూజలు నిర్వహించి విరాళంగా ఇచ్చారు. ప్రతీయేటా గ్రామంలో జరిగే ప్రతి ఉత్సవానికి తన వంతుగా ఆర్థిక సాయం చేస్తున్న సుబ్రహ్మణ్యంను ప్రజలు అభినందించారు.

శ్రీ దేవి శరన్నవరాత్రి పూజలు

ప్రజాశక్తి - మంగళగిరి

రమేష్ బాబును సత్కరించిన రాంప్రసాద్

మంగళగిరి అంబేద్కర్ సెంటర్లోని శ్రీ మహాదేవ రియల్ ఎస్టేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన శ్రీ దుర్గాదేవి విగ్రహ వద్ద శ్రీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సందర్భంగా అమ్మవారికి మంగళవారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మార్కెట్‌యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మన్నెం రమేష్ బాబు, పలువురు టీడీపీ నాయకులు అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. రియల్ ఎస్టేట్ అధినేత రామ ప్రసాద్, మన్నెంకు పూలమాలవేసి సత్కరించారు. టీడీపీ నాయకులు పేరుబోయిన వెంకటేశ్వర రావు, మల్లినేని వెంకట్రావు, గోవాడరవి, కే.కొండలరావు పాల్గొన్నారు.

ప్రమాదాలకు నెలవు...కుంచనపల్లి సర్వీస్ రోడ్డు మలుపు

కోతకు గురైన జాతీయ రహదారి సర్వీస్ రోడ్డుత

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసీ పరిధిలోని జాతీయ రహదారి నుండి కుంచనపల్లి గ్రామంలోకి వెళ్ళు సర్వీసు రోడ్డు మలుపు వద్ద రోజుకో ప్రమాదం చోటు చేసుకుంటోంది. ఆదమరచి వచ్చారా అంతే సంగతులు. ద్విచక్ర వాహనదారులు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నారు. కుంచనపల్లి సర్వీస్ రోడ్డు నుండి కేఎల్‌యు పిడబ్ల్యుడి కాల్వకట్టవైపు వెళ్ళు మలుపు వద్ద తారురోడ్డు కోతకు గురై వాహనాలు అదుపు తప్పుతున్నాయి. కొన్ని నెలలుగా ఇదే పరిస్థితి నెలకొం టుంది. ఇటీవల విజయవాడ తెనాలి పిడబ్ల్యుడి కాల్వకట్ట రోడ్డు పునర్నిర్మాణం కైకేఎల్‌యూ వైపు ప్రవేశ మూసి వేయడంతో కేఎల్‌యూ వైపు వెళ్ళు విద్యార్థులు, ప్రయాణికులు కుంచనపల్లి గ్రామం నుండి ప్రయాణం చేయాల్సి రావడంతో పరిస్థితి మరింత జటిలమయింది. సంబంధిత ఆర్‌అండ్‌బి అధికారులు, గ్రామ సచివాలయ అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మృతుని కుటుంబానికి చెక్కు అందజేత

ప్రజాశక్తి - మంగళగిరి

చెక్కును అందజేస్తున్న టిడిపి నాయకులు

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన గండాలు శంబ్రావ్ కుటుంబానికి రూ.5లక్షల చెక్కును మంగళవారం టీడీపీ నాయ కులు అందజేశారు. మంగళగిరి 3వవార్డుకు చెందిన టిడిపి కార్యకర్త గండాలు శంబ్రావ్ రోడ్డు ప్రమాదంలో మరణించారు. ఆ కుటుంబానికి మంజూరైన టిడిపి సభ్యత్వ ఇన్సూరెన్స్ సొమ్ము రూ.5 లక్షల చెక్కును మృతుని భార్య సాయి సింధూజకు అందజేశారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పడవల మహేష్, పట్టణ ప్రధాన కార్యదర్శి షేక్ రియాజ్, మంగళగిరి పట్టణ ఎస్టీ సెల్ అధ్యక్షులు ఏడుకొండలు, 3వవార్డు అధ్యక్షులు యుద్ధం అప్పారావు, తెలుగు యువత అధ్యక్షులు వంగర హనుమాన్, సాంబ్రావు మహిమ, బాలాజీ, రంగిశెట్టి నరేంద్ర, పచ్చురు ఉమా, నీలం రాము, పి. సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

నివాసల మధ్య నిల్వ ఉన్న మురుగునీరు

మురుగు నీటితో దుర్గంధం

ప్రజాశక్తి - తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని డోలాస్ నగర్, బాపనయ్య పేట 10వలైన్‌లో వారం రోజుల నుండి కురుస్తున్న నానుడి వర్షాలు, రోడ్లపై పారుతున్న వర్షపు నీటితో కలిసి మురుగు నీరు నిల్వ ఉండి దుర్గంధం వెలువడుతోంది. డ్రైనేజీ వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో వర్షం నీరు వెళ్లే మార్గం లేక రోడ్లమీద ఉండిపోయి రోడ్లు మొత్తం పాకుడు పట్టి ప్రజలు నడవలేని పరిస్థితి నెలకొంది. వాహనదారులు రోడ్డుపై జారి పడి లేస్తూ ఇబ్బందులు పడుతున్నారు. కార్పొరేషన్‌లో విలీనం అయిన తర్వాత కనీసం శానిటేషన్ కూడా చేయడం లేదంటూ కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పంచాయతీగా ఉన్న సమయంలో కనీసం బ్లీచింగ్, ఎంబీ ఆయిల్, పెనాయిల్ స్ప్రే చేసే వారని స్థానికులు చెబుతున్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడం లేదని స్థానిక ప్రజలు వాపోతున్నారు. రోజుల తరబడి నీరు నిలబడి ఉండటంతో దుర్వాసన వెదజల్లుతోందన్నారు. విష జ్వరాలతో ప్రబలుతున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు రాత్రి అయితే లైట్లు వెలగడం లేదనీ, పాముల భయంతో బిక్కుబిక్కు మంటూ ఉంటున్నామని చెప్పారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరు తున్నారు.

అభివృద్ధికి అడ్డుపడటం సరికాదు

ప్రజాశక్తి - పెదకాకాని

తాము చదువుకున్న పాఠశాల అభివృద్ధి కోసం కృషి చేస్తుంటే తమ సొంత ఊహాగానాలతో పూర్వ విద్యార్థులకు, గ్రామస్తులకు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని నంబూరు గ్రామంలోని శ్రీ ప్రోలయ వేమన జిల్లా పరిషత్ హై స్కూల్ పూర్వ విద్యార్థి సంఘ సభ్యులు అన్నారు. మంగళవారం నంబూరు గ్రామంలోని పూర్వ విద్యార్థుల సంఘ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో బైలా ప్రకారం కొత్త బాడీని ఎన్నుకోవడం జరిగిందని తమకు పదవులు రాలేదని అసూయతో ఇష్టం వచ్చినట్లు ప్రచారం చేస్తున్నారని, ఆడిట్ జరిగి పత్రాలు తమకు చూపలేదని దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. తాము అవినీతికి పాల్పడుతున్నామని చెప్పేవారు బహిరంగ చర్చకు రావాలని కోరారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సంఘం ప్రధాన కార్యదర్శి నంబూరు నాగేశ్వరరావు, తులాబందుల తాతయ్య,మధిర శేషయ్య,కాజా మొహిద్దిన్,అన్నపురెడ్డి బ్రహ్మ రెడ్డి,ఆర్.చిరంజీవి పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

స్మార్ట్ మీటర్లు వద్దంటూ దండీయాత్ర-2

ప్రజాశక్తి-తెనాలిరూరల్

స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజాధనాన్ని దోపిడీ చేస్తున్నారని గాంధీ దేశం సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు ఆర్ఆర్ గాంధి నాగరాజన్ మంగళవారం ప్రకటనలో తెలిపారు. మహాత్మ గాంధీని హత్యచేయబడ్డ రోజు దండీయాత్ర-2 పేరుతో నటరాజన్ ప్రతినెల 30న సత్యాగ్రహ నిరసన దీక్ష చేయడం తెలిసిందే. స్మార్ట్ మీటర్ల పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రజాధనాన్ని దోపిడీ చేస్తుందని మంగళవారం ఆటోలో ప్రజలకు అవగాహన కల్పించారు. స్కీముల పేరిట పేదలను దోచుకుంటున్నారని, ప్రజా వ్యతిరేక స్కాములపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఓట్లను చోరీచేసి గద్దెనెక్కిన ప్రభుత్వం మరోమారు స్మార్ట్ మీటర్లు పేరుతో చోరీకి సిద్ధమయిందన్నారు. ప్రజాస్వామ్యంలో సమస్యలను పత్రికలు, టివి చానళ్ల ద్వారా తెలియజేయడమే దండియాత్ర-2 ముఖ్య ఉద్దేశం అన్నారు.

4న లీడ్ క్యాప్ ఆవిర్భావ దినోత్సవం

ప్రజాశక్తి - మంగళగిరి : లీడ్ క్యాప్ ఆవిర్భావ దినోత్సవం ఈనెల 4వ తేదీన గుం టూరు శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన కేంద్రంలో నిర్వహించ నున్నట్లు గుంటూరు జిల్లా టిడిపి ఎస్సీసెల్ అధ్యక్షులు వేమూరి మైనర్ బాబు తెలిపారు. లీడ్ క్యాప్ ఆవిర్భవ దినోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా ఆశాఖ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. సమావేశంలో రాష్ట్ర చర్మ కార్మికుల కన్వీనర్ బుల్లా రాజారావు, ఈపూరి పెద్దబాయ్, కట్టేపోగు కిషోర్, అచ్చి ప్రసన్న, వేమూరి ప్రణయ్, గాజులవర్తి బాబురావు, వి. రాజారావు, అరుమాండ విజయకుమార్ పాల్గొన్నారు.

జిఎస్‌టిపై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి -తుళ్లూరు: జిఎస్టీ తగ్గింపుపై రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహిం చారు. ఎమ్మెల్యే శ్రావణ్ కుమార్ ఆంజనేయ స్వామి గుడి దగ్గర నుంచి బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వరకు జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ వ్యాపార స్తులు జిఎస్టీ తగ్గింపుపై ప్రజలకు అవగాహన కల్పించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. ధరల్లో వచ్చిన వ్యత్యా సాన్ని నాయకులు ప్రజలకు వివరించాలన్నారు. అనంతరం హెచ్ఎస్ఆర్ కల్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అధికారులు, టిడిపి కూటమి నాయ కులు పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు

301వ రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి- తాడేపల్లి

తమకు రావలసిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు మంగళవారం నాటికి 301వ రోజుకు చేరుకున్నాయి. దీక్షలను యూనియన్ నాయకుడు కే స్టీవెన్, ఏఐఫ్ టీయూ నాయకులు కే.ఆదినారాయణ, కార్మికులు షైక్ సుభాని, యహెూషువ ప్రారంభించారు. దీక్షలలో వై.రమాదేవి, ఈడుల ముడిశారమ్మా, బత్తులభూలక్ష్మి, దర్శి బేబీమ్మ, ఉప్పు కాసమ్మ కూర్చున్నారు. నాయకులు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ గత ఎన్నికల సందర్భంగా ఈ ప్రాంతంలో పర్యటించిన సమయంలో ఇచ్చిన మేరకు సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరిం చాలని కోరారు. ఎం.ఆశీర్వాదం, వై.సాంబశివరావు, సి.హెచ్. పిచ్చయ్య, టి.నాగేశ్వరావు, షైక్ఇమాంబి, బి.సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

కొనసాగుతోన్న వరద ఉధృతి

కృష్ణనదిలో తగ్గని వరద ఉధృతి

ప్రజాశక్తి -తాడేపల్లి

ప్రకాశం బ్యారేజీ వద్ద కృష్ణ నదిలో వరద ఉధృతి కొనసాగుతోంది. మంగళవారం- 6 లక్షల,41 వేల,247 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుంది. అంతే స్థాయిలో బ్యారేజీకున్న 70 గేట్లను పూర్తిగా ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. వరద ఉధృతి కొనసాగుతుండటంతో రెండో ప్రమాద హెచ్చరికను అధికారులు జారీ చేశారు. నది పరీవాహక ప్రాంతంలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీస్ అధికారులు హెచ్చరించారు. మత్స్యకారులు ఎవరూ చేపల వేటకు వెళ్లవద్దని సూచించారు. దసరా ఉత్సవాలకు వచ్చే యాత్రికులు పుష్కర ఘాట్ల వైపు స్నానాలకు వెళ్ళవద్దని చెప్పారు. జల్లు స్నానాలని ఆచరించాలని తెలిపారు.

బ్యాగులు పంపిణీ చేస్తున్న సాధుథామస్, తేజ దంపతులు

సేవా కార్యక్రమాలు అభినందనీయం

ప్రజాశక్తి - తెనాలి

సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయమని కృష్ణ గుంటూరు పట్టుదల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ అన్నారు. ఆర్ఈఐ మినిస్ట్రీస్, పాస్టర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆఫ్ తెనాలి ఉపాధ్యక్షులు బిషప్ గడ్డం సాధు థామస్, తేజ దంపతుల కుమార్తె హార్లీ విక్టోరియా జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని గడ్డం థామస్ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించిన వేడుకలలో ఎమ్మెల్సీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఐటీడీపీ ప్రధాన కార్యదర్శి మల్లవరపు విజయ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆలపాటి మాట్లాడుతూ ఆర్ఈఐ మినిస్ట్రీ ద్వారా జూనియర్ థామస్ పలువురు సంఘసేవకులకు, పేదలకు చేస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. పట్టణ నాయకులు మహమ్మద్ ఖుద్దూస్, మున్సిపల్ కౌన్సిలర్ పసుపులేటి త్రిమూర్తి, హార్వెస్ట్ ఇండియా మేనేజర్ ఎస్.నాగరాజ, కౌన్సిలర్ దేసు యుగంధర్, రావి తేజ, కె రాజు, జాషువా పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టులో 26 క్రస్ట ద్వారా విడుదలవుతున్న నీరు

26 క్రస్ట్ గేట్ల ద్వారా సాగర్ నీటి విడుదల

ప్రజాశక్తి - విజయపురిసౌత్

నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు ఎగువ నుంచి వరదనీటి చేరిక కొనసాగుతోంది. దీంతో సాగర్‌లో 26 క్రస్ట్ గేట్ల ద్వారా నీటిని విడుదల చేస్తున్నారు. 24 క్రస్టు 15 అడుగులు, 2గేట్లు 20 అడుగుల మేర ఎత్తి 5,41,516 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీశైలం జలాశయం నుంచి సాగర్ జలాశయానికి 5,661884 క్యూసెక్కులు వచ్చి చేరటంతో ఇక్కడ నుంచి మొత్తం ఔట్ ఫ్లోగా 5,81919 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. ఇక్కడ నుంచి కుడికాలువకు 9,533, ప్రధాన జలవిద్యుత్ కేంద్రానికి 33,333, ఎస్ఎల్బీసీకి 1,200 క్యూసెక్కులు విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం సాగర్ జలాశయ నీటిమట్టం 584.10 అడుగులు కాగా ఇది 298.3005 టీఎంసీలకు సమానం.

గేమ్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్

చదరంగంతో స్వీయ పరిశీలన, స్వీయ అభివృద్ధి

ప్రజాశక్తి-గుంటూరు

చదరంగం అనేది స్వీయపరిశీలన, స్వీయ అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తుందని కైకలూరు ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ అన్నారు. ఆలిండియా చెస్ ఫెడరేషన్ విభాగంలోని ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మినిస్ట్రీ ఆఫ్ యూత్ అఫైర్స్ అండ్ స్పోర్ట్స్, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ సహకారంతో వడ్లమూడి విజ్ఞాన్ యూనివర్సిటీలో '62వ నేషనల్ చెస్ చాంపియన్‌షిప్ పోటీలు" ఘనంగా కొనసాగుతున్నాయి. మంగళవారం ఎమ్మెల్యే కామినేని శ్రీనివాస్ హాజరై ముందుగా ఒక ఎత్తు వేసి ఆటను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదరంగం ఆడటం వల్ల మన మెదడును పదును పెట్టుకోవడంతో పాటు సమస్య పరిష్కారంలో తక్షణ నిర్ణయాలు తీసుకోవడం, ముందుగానే ప్రత్యర్థి ఆలోచనలను అంచనా వేయడం, అనుకోని పరిస్థితుల్లో ప్రశాంతంగా ఆలోచించడం వంటి గుణాలు పెరుగుతాయన్నారు. ఈ ఆట మనకు 'ఒక కదలికకు పది ఫలితాలు' అనే దక్షతను నేర్పుతుందన్నారు. మనకు మనమే సవాలు విసరు కోవడం, ప్రతిదాన్ని కొత్త కోణంలో చూడటం, ఎప్పటికప్పుడు మెరుగవ్వడం ఈ ఆటలో నిజమైన విజయానికి మార్గమన్నారు. చదరంగం అనేది ఒక మేధో క్రీడ మాత్రమే కాకుండా, అనేక గుణాలను, అనేక నైపుణ్యాలను నేర్పే వేదికని ఏపీ నుంచి మొట్టమొదటి ఇంటర్నేషనల్ మాస్టర్ లంకా రవి అన్నారు. ఒక్క తప్పిదం చేసినా ఆట ఫలితంపై ప్రభావం చూపుతుంది కాబట్టి.. ఆటగాడు ప్రతి కదలికలో అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు పాల్గొన్నారు.

నేడు అవగాహన సంస్థ ఆధ్వర్యంలో వృద్ధుల దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు : అవగాహన సంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వృద్ధుల దినోత్సవ వేడుకలు నేడు ఉదయం 11 గంటలకు అవగాహన కార్యాలయంలో నిర్వహిస్తున్నట్లు సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు మధుమేహ వ్యాధినిపుణులు, డాక్టర్స్ స్టైల్ క్లబ్ అధ్యక్షులు డాక్టర్ వి.వి.రామ్‌కుమార్ ప్రధాన వక్తగా పాల్గొని సీనియర్ సిటిజన్‌ల ఆరోగ్య రహస్యాలు, ఆనందంగా ఉండటం ఎలా ఉండాలో ప్రసంగిస్తారన్నారు. సీనియర్ సిటిజన్స్ ఫెడరేషన్ అధ్యక్షులు పరమేశ్వరరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొంటారు. సాంస్కృతిక కార్యక్రమాలు, 80 ఏళ్ళు దాటిన వారికి సన్మాన, సత్కార కార్యక్రమాలు ఉంటాయని, కావున సీనియర్ సిటిజన్స్ అందరూ పాల్గొని ఈ వేడుకలు జయప్రదం చేయాలని కోరారు.

ఆకట్టుకున్న నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

విజయ దశమి సందర్భంగా శ్రీ లక్ష్మీ నృత్య కళాకేంద్రం విద్యార్థినిలు ప్రదర్శించిన కూచిపూడి నృత్యాలు ప్రేక్షకులను ఎంతగానో అలరించాయి. దేవి నవరాత్రులు పురస్కరించుకుని ఏర్పాటు చేసిన నృత్యప్రదర్శనలో మంగళవారం తెనాలి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే అన్నబత్తుని శివ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని చిన్నా రుల నృత్య ప్రద ర్శనలు తిలకిం చారు. కార్యక్రమంలో మూడవ వార్డు కౌన్సిలర్ ఆవుల కోటయ్య, మాజీ కౌన్సిలర్ గుమ్మడి రమేష్, నత్య గురువులు ఎ వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శన చేసిన విద్యార్థులతో మాజీ ఎమ్మెల్యే శివకుమార్

3 నుండి నూతన ఉపాధ్యాయులకు శిక్షణ

గుంటూరు, నర్సరావుపేటలో ఐదు సెంటర్లలో ఏర్పాట్లు - రెసిడెన్షియల్ విధానంలో శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

మెగా డిఎస్సీలో ఎంపికైన ఉపాధ్యాయులకు గుంటూరు, పల్నాడు జిల్లా కేంద్రం నర్సరావుపేటలో అక్టోబర్ 3 నుండి 10వ తేదీ వరకూ శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ శిక్షణ రెసిడెన్షియల్ విధానంలో జరుగుతుందని, కొత్తగా ఎంపికైన ఉపాధ్యాయులు అందరూ తప్పకుండా హాజరు కావాలని, ఎవరికీ మినహాయింపు ఉండదని జిల్లా విద్యాశాఖ అధికారి సి.వి.రేణుక తెలిపారు. ఉమ్మడి జిల్లాలో భర్తీ చేస్తున్న 1124 పోస్టులకు నియామక పత్రాల ప్రక్రియ పూర్తి అయ్యింది. శిక్షణ అనంతరం వీరిని పాఠశాలల్లో నియమిస్తారు. ఈ శిక్షణలోనే ఉపాధ్యాయులకు మాన్యువల్ విధానంలో కౌన్సెలింగ్ నిర్వహించి, పాఠశాలలు కేటాయించనున్నారు. మొదటి రోజు ఉదయం 7 గంటలకే శిక్షణ కేంద్రాలకు చేరుకోవాల్సి ఉంటుంది. ఆలస్యంగా హాజరైన వారు, ముందే వెళ్లిపోయిన వారిని గైర్హాజరైనట్లు ప్రకటిస్తామని డిఇఒ తెలిపారు. ప్రతి ఉపాధ్యాయుడు లేటెస్ట్ ఆండ్రాయిడ్ ఫోన్ వారి వెంట తెచ్చుకోవాలని, అలాగే అపాయింట్‌మెంట్ ఆర్డర్, వ్యక్తిగతమైన మందులుగానీ, వస్తువులు, శిక్షణ జరిగే రోజులకు సరిపడా దుస్తులు వెంట తెచ్చుకోవాలన్నారు.

శిక్షణా కేంద్రాలు ఇవే..

స్కూల్ అసిస్టెంట్ ఇంగ్లీషు, తెలుగు, హిందీ, ఉర్దూ ఉపాధ్యాయులకు నర్సరావుపేట, బరంపేటలోని వాగ్దేవి జూనియర్ కాలేజీ, ప్రగతి భవన్‌లో శిక్షణ ఇస్తారు. అలాగే స్కూల్ అసిస్టెంట్ బయాలజీ (ఉర్దూ, ఇంగ్లీషు మీడియం), గణితం, ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయులకు వినుకొండ వద్ద ఉన్న విఠం రాజుపల్లిలోని వివేకానంద కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో శిక్షణ ఇస్తారు. స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్, సోషల్ స్టడీస్ (తెలుగు, ఉర్దూ మీడియం)కు గుంటూరు, నాజ్ సెంటర్‌లోని సెయింట్ జోసఫ్ కాలేజీ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో శిక్షణ ఉంటుంది. సెకండరీ గ్రేడ్ టీచర్స్ (తెలుగు, ఉర్దూ మీడియం) ఉపాధ్యాయులకు నర్సరావుపేట రావిపాడు రోడ్డులోని వాగ్దేవి జూనియర్ కాలేజీ, వైష్ణవి భవన్‌లో శిక్షణ ఇస్తారు. ఎస్‌జిటి తెలుగు, ఉర్దూ మీడియం ఉపాధ్యాయులకు నర్సరావుపేట, ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఎదురుగా ఉన్న వాగ్దేవి జూనియర్ కాలేజీ చాణక్య భవన్‌లో శిక్షణ నిర్వహించనున్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై 7న విజయవాడలో ఫ్యాప్టో ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

ఉపాధ్యాయుల అపరిష్కృత సమస్యలపై ప్రభుత్వ మొండివైఖరికి నిరసనగా అక్టోబర్ 7న విజయవాడ ధర్నాచౌక్‌లో జరిగే ధర్నాను విజయవంతం చేయాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య (ఫ్యాప్టో) నాయకులు పిలుపునిచ్చారు. ధర్నా సన్నాహక జిల్లా సమావేశం మంగళవారం గుంటూరులోని ఎపిటిఎఫ్ కార్యాలయంలో జిల్లా ఫ్యాప్టో ఛైర్మన్ కె.నరసింహారావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫ్యాప్టో రాష్ట్ర పరిశీలకులు ఎన్.వెంకటేశ్వర్లు, జి.శ్రీనివాసరావు మాట్లాడుతూ బోధనేతర పనులు రద్దు, మెరుగైన పిఆర్‌సీ, మధ్యంతర భృతి, సిపిఎస్ స్థానంలో మెరుగైన విధానం, బకాయిల చెల్లింపులు వంటి అనేక హామీలు ఎన్నికల్లో ఇచ్చిన ప్రభుత్వం 16 నెలల పాలనలో ఒక్క హామీ కూడా పూర్తి చేయలేదన్నారు. ఉద్యోగులకు స్నేహ పూరిత ప్రభుత్వం అని చెబుతూనే 12 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు సంబంధించిన సమస్యలను పరిష్కరించట్లేదన్నారు. అనేక సార్లు ప్రభుత్వానికి విన్నవించినా ఫలితం లేకపోవటంతో ఆందోళన బాట పట్టామని చెప్పారు. జిల్లా ఛైర్మన్ నరసింహారావు మాట్లాడుతూ ఉద్యోగులు, పెన్షనర్లకు రూ.30వేల కోట్ల బకాయిలు ఎప్పుడు చెల్లిస్తారో చెప్పాలని కోరినా స్పందన లేదన్నారు. 2003 డిఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ అమలుకు సంబంధించిన దస్త్రం ఆర్థిక శాఖలో గత నాలుగు సంవత్సరాలుగా మూలుగుతుందని, పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాట్యుటీ, కమ్యూటేషన్, ఈఎల్ ఎన్‌క్యాష్‌మెంట్ అంత్యక్రియల ఖర్చులు తదితర పెన్షన్ సౌకర్యాలను కూడా చెల్లించకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతుందన్నారు. ఈ నేపథ్యంలో సమస్యల పరిష్కారానికి జరిగే రాష్ట్ర ధర్నాలో జిల్లాలోని ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. సమావేశంలో వివిధ సంఘాల నాయకులు ఎం.హను మంతరావు, మేకల సుబ్బారావు, ఎండి.జలీద్, ఎం.కళాధర్, జి.వేణుగోజిరాజు, దిబ్బయ్య, ఎం.కోటిరెడ్డి, షేక్.బాజీ, ఎవి.ప్రసాద్, విజయానంద్, తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు ఎన్ వెంకటేశ్వర్లు తదితరులు

నేడు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం బుధవారం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎ తమీమ్ అన్సారియా ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో మొత్తం 2,56,904 మంది పింఛను దారులకు రూ.111.34 కోట్లు పంపిణీ జరుగుతుందని చెప్పారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అధికారులు, మెప్మా, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, గ్రామ వార్డు సచివాలయ అధికారులను ఆదేశించారు. మొత్తం పింఛన్లలో వృద్ధాప్య పింఛన్లు 1,18,174, వితంతువులు 70,112, చేనేతకారులు 3,862, గీతకార్మికులు 443, మత్స్యకారులు 570, ఒంటరి మహిళలు 11,330, చర్మకారులు 876, హిజ్రాలు 67, హెచ్.ఐ.వి బాధితులు 2,614, కళాకారులు 77, డప్పు కళాకారులు 854, దివ్యాంగులు 24,835, వైద్య సంబంధిత పింఛనుదారులు 1667, సైనిక సంక్షేమం 28, అభయహస్తం 3,994, అమరావతి భూముల సంబంధిత 17,401 పింఛన్లు పంపిణీ జరుగుతుందన్నారు. బుధవారం ఉదయం నుండి పంపిణీ జరుగుతుందని, సిబ్బంది సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు.

లాడ్జి సెంటర్‌లో ధర్నా చేస్తున్న వైసిపి నాయకులు

మెడికల్ కళాశాల ప్రైవేటీకరణపై రాజీలేని పోరు

గుంటూరులో వైసిపి ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను ప్రైవేటు సంస్థలకు అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ వైసిపి ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్‌సెంటర్‌లో మంగళవారం ఆ పార్టీ నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ అంశంపై తమ పార్టీ రాజీలేని పోరాటం చేస్తుందని ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి ప్రకటించారు. పేద ప్రజలకు ఎంతో ముఖ్యమైన విద్య వైద్య రంగాన్ని గత ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇచ్చి ప్రభుత్వ రంగంలోనే అభివృద్ధి చేస్తుంటే ఒర్వలేని కూటమి ప్రభుత్వం ఈ రెండు రంగాల ఉనికిని దెబ్బతీస్తుందని అప్పిరెడ్డి ధ్వజమెత్తారు. గత వైసిపి ప్రభుత్వ హయంలో పెద్ద సంఖ్యలో వైద్యులను తయారు చేసి తద్వారా ప్రజారోగ్యాన్ని పరిరక్షించాలని రూ. 8,500 కోట్లతో రాష్ట్రంలో కొత్తగా 17 మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని ప్రారంభిస్తే వాటిని నిర్వీర్యం చేయడం తగదన్నారు. మాజీ ఎమ్మెల్యేలు టిజెఆర్ సుధాకర్‌బాబు, మోదుగుల వేణుగోపాల్ రెడ్డి,వైసిపి జిల్లా ఎస్‌సి విభాగం అధ్యక్షులు జి.సురేంద్ర, పొన్నూరు నియోజకవర్గ సమన్వయకర్త అంబటి మురళీకృష్ణ, తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు, మంగళగిరి సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి పార్టీ నాయకులు పాపతోటి అంబేద్కర్, దూపాటి వంశీ, బోడపాటి కిషోర్, ఈచంపాటి వెంకటకృష్ణ (ఆచారి), గేదెల రమేష్, పూనూరి నాగేశ్వరరావు, గులాం రసూల్, మస్తాన్‌వలి, పరిశపోగు శ్రీనివాసరావు, బత్తుల దేవానంద్, మండేపూడి పురుషోత్తం, పానుగంటి చైతన్య, షేక్ రబ్బానీ, పేటేటి నవీన్ తదితరులు పాల్గొన్నారు.